ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 24, నవంబర్ 2023 16 పేజీలు




16వ పేజీలో...

## ఎన్నికల వేళ శాంతి భద్రతలే కీలకం

- పోలింగ్ ప్రత్యేక పరిశీలకులు దీపక్‌మిశ్రా



2వ పేజీలో...

## బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్ నియమాల్లో..

# గందరగోళం

- ఐఎన్‌సీ సూచనలకు విరుద్ధంగా కేఎన్ఆర్ నిబంధనలు ఉన్నాయని ఆవేదన
- కేఎన్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ అధికారులకు విద్యార్థులు పలు అభ్యర్థనలు
- మేనేజ్‌మెంట్, కన్వీనర్ కోటాలకు ఒకే రకమైన నిబంధనలు ఇవ్వాలని వినతి

**భద్రాచలం, ప్రభాతవార్త :** బీఎస్సీ (నర్సింగ్) అడ్మిషన్ నియమాలలో తీవ్ర గందరగోళం నెలకొంది. మేనేజ్‌మెంట్ కేటగిరి, కన్వీనర్ కేటగిరిల రెండింటికి ఒకే విధమైన ప్రవేశ నిబంధనలను వర్తింపజేయాలని కేఎన్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ అధికారులకు బీఎస్సీ విద్యార్థులు అభ్యర్థిస్తున్నారు. కేఎన్ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ ఈ నెల 22వ తేదీన టీఎస్ -ఎంసెట్ క్వాలిఫైడ్ విద్యార్థులు 0 శాతం పర్సంటైల్ సడలింపుతో కన్వీనర్ కేటగిరికి అర్హత కలిస్తూ, మేనేజ్‌మెంట్ కేటగిరి సీట్లకు అర్హత లేదని సర్క్యూలర్ జారీ చేసింది. మేనేజ్‌మెంట్ కేటగిరి విద్యార్థులు నీట్ పరీక్షలలో 0 శాతం పర్సంటైల్ కలిగిన వారు మాత్రమే అర్హులని, అడ్మిషన్‌లు మొత్తం ప్రక్రియ తప్పనిసరిగా ఈ నెల 30 లోపు పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ గతంలో ఈ నెల 20వ తేదీన ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూఢిల్లీ యొక్క నియమాలు, నిబంధనలతో బీఎస్సీ (ఎన్) కోసం విద్యార్థులను చేర్చుకోవడానికి అర్హత కలిపిస్తూ

## ఎన్నికల్లో లబ్ధి కోసం కులాల్లో..

# గులాబీయింగ్



2లో..

- వనభోజనాల పేరుతో ఓట్లు దండుకునేందుకు యత్నం
- వనభోజనాల ఖర్చుమొత్తం భరించేందుకు సిద్ధమైన వైనం
- కులంలోని వివిధ పార్టీల నాయకులు వ్యతిరేకిస్తున్న పరిస్థితి
- కుల సంఘ పెద్దల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కులస్తులు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** అగ్గిపుల్ల, కుక్కపిల్ల, సబ్బుబిళ్ల కవితకు కాదేది అనర్హం అన్నాడు కవి శ్రీ శ్రీ...శ్రీ శ్రీ చెప్పిన మాటలనే నేడు గులాబీ పార్టీ నేతలు ఆదర్శంగా తీసుకున్నారో ఏమో తెలియదు కానీ అదే బాటలో నడుస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో





2వ పేజీలో...

## ఆర్వో కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 23 - ప్రభాతవార్త:** పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి రిటర్నింగ్ అధికారులు కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది



16వ పేజీలో...

## ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ వివి గౌతమ్ ఆదేశాలు



2వ పేజీలో...

## ధరణి మారాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలి

- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త:** తెలంగాణ యువత ఓ మెరుపు, ఓ ఉరుము... పారిపోరు... నిలబడతారు.. జెండా పాతుతారని, ధరణి మారాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలని జనసేన అధినేత కే.పవన్‌కల్యాణ్ అన్నారు.

## బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్ నియమాల్లో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి..)

ఒక సర్క్యూలర్‌ను జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు నూతనంగా ఈ నెల 22 నాడు ప్రవేశ పెట్టిన విధానం వలన 2వేల మంది మేనేజ్‌మెంట్ కేటగిరి విద్యార్థులకు నష్టం కలిగిస్తుందని, ఈ విధానం ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ సూచనలకు విరుద్ధంగా కేఎన్‌ఆర్ యూనివర్సిటీ ప్రవేశపెట్టిందని ఆవేదన చెందుతున్నారు. వారు బీఎస్సీ నర్సింగ్ విధానంను సవరించి ఒకే రకమైన నిబంధనలను మేనేజ్‌మెంట్ కేటగిరి, కన్వీనర్ కేటగిరికి వర్తింపజేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 112 నర్సింగ్ కళాశాలల్లో 6500 మంది విద్యార్థులతో బీఎస్సీ నర్సింగ్ విద్యను అందిస్తున్నాయి. అందులో 4500 సీట్లు కన్వీనర్ కోటా కింద, రూ.2వేల సీట్లు మేనేజర్‌మెంట్ కేటగిరి కింద ఉన్నాయి. యూనివర్సిటీ కన్వీనర్ కేటగిరికి 63వేల ర్యాంకుతో ఎంసెట్ పరీక్షను మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్‌ని ఈ సంవత్సరం ప్రవేశపెట్టింది. క్యాలిఫైడ్ విద్యార్థులు అందుబాటులో లేకపోవడంతో 3500 సీట్లు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థులు, మేనేజ్‌మెంట్ సంఘం అభ్యర్థుల మేరకు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఈ నెల 6వ తేదీన ప్రవేశ పరీక్ష టీఎస్ -ఎంసెట్/ నీట్ 2023కు హాజరైన 0 పర్సంటైల్ విద్యార్థులకు బీఎస్సీ (ఎన్) కోర్సులో అర్హతను సడలించారు. ఈ అర్హతను ఒకే రకంగా కన్వీనర్ కేటగిరి, మేనేజ్‌మెంట్ కేటగిరి వాళ్ళకు సమానంగా వర్తింప చేసి ఆదేశాలు జారీ చేసింది ఐఎన్‌సీ సూచనల ప్రకారం కేఎన్‌ఆర్ విశ్వవిద్యాలయం పూర్వపు నిబంధనలను సడలిస్తూ ఈ నెల 7వ తేదీన టీఎస్ - ఎంసెట్ 2023తో 0 శాతం పర్సంటైల్‌తో విద్యార్థులను బీఎస్సీ (ఎన్) కన్వీనర్ కేటగిరికి మాత్రమే ప్రవేశాన్ని అనుమతించారు. ఇప్పటి వరకు 3500ల మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాలేదని, ఈ నెల 30న అడ్మిషన్ పూర్తి చేయాల్సి ఉండగా గత 4 నెలల నుండి బీఎస్సీ (ఎన్) అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతున్నదని, కష్టాలను ఎదుర్కొంటు న్నామని తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఐఎన్‌సీ నిబంధనల ప్రకారం కన్వీనర్, మేనేజ్‌మెంట్ కేటగిరి రెండింటికి ఒకే విధమైన ప్రవేశ నిబంధనలను ప్రవేశపెట్టి న్యాయం చేయాలని ఈ విద్యా సంవత్సరాన్ని కాపాడాలని విద్యార్థులు కోరుతున్నారు.

## ఎన్నికల్లో లబ్ధికోసం కులాల్లో 'గులాబీ'యింగ్

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నడూ లేని విధంగా ఈ సారి సార్వత్రిక ఎన్నికలు వింతపోకడల్లో పోతున్నాయంటే అతిశయోక్తి కాదు..కుల మతాలకు అతీతంగా ఉన్న దేశంలో ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు కులాలు, మతాల పేరుతో ఇన్నాళ్లు చిచ్చుపెడుతూ వచ్చారు. కార్తీక మాసంలో ప్రతియేటా వివిధ కులాలకు చెందిన వారు ఎంతో ప్రేమ అనురాగాలతో వివిధ గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో ఉండేవారంతా ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో వనభోజనాలను ఏర్పాటు చేసుకుని అందరూ కలసి భోజనాలు చేసుకుంటూ మంచి చెడు మాట్లాడుకునేవారు. కానీ నేడు ఆ కులసంఘాల కార్తీక వనభోజనాలను సైతం రాజకీయ పార్టీలు అందులోనూ గులాబీ పార్టీ డబ్బులు వెదజల్లుతూ కులాల ఓట్లను దండుకునేందుకు సిద్దమవ్వడం చెప్పుకోదగ్గ విషయం. ఆపార్టీలోని ఆయా కులాలకు చెందిన ముఖ్యనాయకులతో మాట్లాడి కార్తీక మాసంలో ఏర్పాటు చేసుకునే వనభోజనాలను ఈ నెల 26వ తేదీన ఏర్పాటు చేసుకోవాలని అందుకు అయ్యే ఖర్చు మొత్తం ఇచ్చేందుకు సిద్దమని పేర్కొంటుండటం విశేషం. అంతేకాదండోయ్ ఆ వనభోజనాలకు సంబంధించి ఆ పార్టీ అభ్యర్థి మాత్రమే వచ్చేట్టుగా ఒప్పందం సైతం చేసుకుంటుండం గమనార్హం. ఇంత వరకు బాగానే ఉన్న ఒక్క కులానికి సంబందించి ఆ కులంలో వేర్వేరు పార్టీలకు చెందిన నాయకులు ఉంటారు. ఇన్నాళ్లు పార్టీలు వేరైనా కులసంఘ భోజనాలు అంటే పార్టీలను భేషజాలను పక్కనబెట్టి అందరూ కలసికట్టుగా సంతోషంగా గడిపేవారు. కానీ నేడు అధికార పార్టీలో ఉంటూ లబ్ధిపొందే కొందరు నాయకులు ఆయా కులాలకు సంబందించి వనభోజనాల ఖర్చుమొత్తం భరిస్తున్నారు కాబట్టి ఇటువంటి అవకాశం మనకు రాదు అంటూ ఒప్పించే ప్రయత్నం చేస్తుండటంతో పాటు అవసరమైతే వచ్చేవారు వస్తారు ఇష్టం లేని వారు రాకున్నా సరే అంటూ ఎలాగైనా వనభోజనాలను నిర్వహించి ప్రచార వేదికగా మార్చుకునే ప్రయత్నాలను చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఈ నెల 26వ తేదీన ముదిరాజ్‌ల కార్తీక వనభోజనాలకు సంబందించి ఆ కులసంఘంలోని పలువురు వాట్సప్ వేదికగా ముదిరాజ్‌ల వనభోజన కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్నామంటూ మెసెజ్‌లు పెట్టడం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిందనే చెప్పొచ్చు. ఇదే పద్దతిలో మరికొన్ని కులసంఘాలకు చెందిన వారు సైతం అవసరమైతే అందరం కులబాంధవుల సహకారంతో విరాళాలను సేకరించి వనభోజనాలను ఎన్నికల తర్వాత జరుపుకుందామే తప్ప రాజకీయ పార్టీలు వారి లబ్ధికోసం చేసే ప్రయత్నంలో కులబాంధవుల్లో బేధాభిప్రాయాలు వచ్చి దూరమయ్యే అవకాశం ఉందని సుస్పష్టంగా పేర్కొంటున్నారు. ఏది ఏమైనా అధికారం కోసం రాజకీయ పార్టీలు వేసే ఎత్తుగడుల్లో కులసంఘాలు పావులుగా మారి బలికావొద్దని ఒకరిద్దరి స్వార్థం కోసం కులస్తుల్లో గొడవలు తీసుకురావద్దని కులబాంధవులు సైతం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా కులసంఘాల ముఖ్యనాయకులు పేర్కొంటున్నారు.

## వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం

### మాచారంలో వెల్లివిరిసిన భక్తి పారవశం

*పెన్‌పహాడ్, నవంబర్ 23, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మాచారం గ్రామంలో దాతలు అందించిన కోటి రూపాయల సహాయంతో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం మూడవ రోజైన గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఇరువంటి వెంకటరమణ, సత్యనారాయణ శర్మ, నరేందర్ శర్మ, బాస్కర్ శర్మ బృందం చేత విగ్రహాల ప్రతిష్టాపన వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్య వచనం, గోపూజ మూల మంత్ర హోమంలు, రక్షా హోమం యంత్ర ప్రతిష్టాపన బింద ప్రతిష్టాపన, ఆంజనేయ, ముత్యాలమ్మ, పోతురాజు, ద్వజస్తంభ ప్రతిష్టాపనతో పాటు నవగ్రహాల ప్రతిష్టాపనను అత్యంత భక్తి శ్రద్దలతో వేద మంత్రాల నడుమ నిర్వహించారు. దీంతో పాటు సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రక్తంగా నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా విచ్చేసిన భక్తులతో దేవాలయం పోటెత్తింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇతర రాష్టానికి చెందిన వ్యక్తులు సీతారామ లక్ష్మణ ఆంజనేయ వేషధారణగావించి భక్తులను అలరించారు. దీంతో మాచవరం గ్రామంలో భక్తి బావం వెల్లి విరిచింది. మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు నూతనంగా నిర్మించిన దేవాలయానికి రెండు లక్షల రూపాయల విరాళాలు అందించారు. ఆలయానికి విచ్చేసిన



ప్రముఖులకు స్థలాన్ని అందించిన స్థల దాతలకు మాల దారణ గావించిన స్వాములకు ఆలయ కమిటీ సభ్యులకు గ్రామపంచాయితీ సర్పంచ్‌తో పాటు పాలకవర్గానికి శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులకు గ్రామపంచాయితీ సర్పంచ్‌తో పాటు పాలకవర్గానికి శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, స్థానిక సర్పంచ్ బొల్క బొబ్బయ్య, సైదమ్మ, విగ్రమాల దాత గ్రంది వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు, వివిద పార్టీల నాయకులు భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను విమర్శించే అర్హత బీర్ల ఐలయ్యకు లేదు

*రాజాపేట ప్రభాతవార్త:*

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌ను విమర్శించే అర్హత బీర్ల ఐలయ్యకు లేదని రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సట్టు తిరుమలేశ అన్నారు. గురువారం ఆయన రాజాపేటలో విలేకరుల సమాజంలో మాట్లాడారు. వెంటనే బీర్ల ఐలయ్య క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ నాయకుడైన బీర్ల ఐలయ్య కొనసాగుతన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎవరో ఆయనకు గుర్తులేదా అన్నారు.

## ధరణి మారాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో పోటీ చేస్తున్న బీజేపీ, నలుగురు జనసేన అభ్యర్థులను పరిచయం చేశారు. రాజకీయ అనుభవం ఉన్న లక్కినేని సురేందర్‌ను నిలబెట్టేందుకు వేముల కార్తీక్‌కు నచ్చజెప్పానన్నారు. ఏపీ అభివృద్ధి చెందకపోతే అక్కడివాళ్లు తెలంగాణకు ఉపాధి కోసం వస్తారని, ఇక్కడి యువత అవకాశాలు దెబ్బతింటాయన్నారు. కేసీఆర్, కేటీఆర్, రేవంత్‌రెడ్డి అందరూ తనకు స్నేహితులేనని, అయినా స్నేహం వేరు రాజకీయాలు వేరని, తన కుటుంబ సభ్యులు సైతం ఏపీలో జగన్‌కు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. దాశరధి రంగాచార్య తనకు ఆదర్శం అన్నారు. తాను వామపక్ష వాదాన్ని, సనాతన ధర్మాన్ని కలిపి నడుస్తున్న అన్నారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ ప్రసంగం జరుగుతున్నంత సేపు అభిమానులు, యువకులు కేకలు వేస్తూ ఉర్రూతలూగించారు.

## ఆర్‌వో కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



ఈ నెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగంపై గురువారం రిటర్నింగ్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 30వ తేదీన పోలింగ్ విధులు కేటాయించిన పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు, సూక్ష్మ పరిశీలకులు, ఇతర సిబ్బందికి రిటర్నింగ్ అధికారుల ద్వారా ఫారం 12 జారీ చేసినట్లు చెప్పారు. ఎక్కడైతే రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవాలని చెప్పారు. ఈ నెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగానికి సమయం కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో పీవోలు, ఏపీవోలకు 2855, ఓపీవోలకు 834, పోలీసులకు 921, బెటాలియన్‌కు 268, ఇతరులు 526, ఫారం 12డీ 102 మొత్తం 5506 పోస్టల్ బ్యాలెట్లు జారీ చేసినట్లు చెప్పారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్‌జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్, ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ రంగాప్రసాద్‌లు పాల్గొన్నారు.

## జస్టిస్ ఫాతిమా బీవీ మృతికి బార్ సంతాపం

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 23 - ప్రభాతవార్త:*



తొలి మహిళా సుప్రీంకోర్ట న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవీ(96) మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం తెలిపింది. తన సుధీరమైన కెరీర్‌లో దివంగత జస్టిస్ బీవీ దేశవ్యాప్తంగా మహిళలకు రోల్‌మోడల్‌గా నిలిచారని, సుప్రపీంకోర్టు న్యాయమూర్తి పదవీ విరమణ చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా పనిచేశారు. కేళలో పండళం నుంచి వచ్చిన జస్టిస్‌బీవీ తన పాఠశాల విద్యను పతనంతిట్టలోని కాథోలికేట్ హైస్కూల్‌లో పూర్తి చేశారు. త్రివేండ్రంలోని యూనివర్సిటీ కళాశాల నుంచి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్‌లో డిగ్రీ పొందారు.

# కాంగ్రెస్‌కు మద్దతుగా తెలంగాణ ఉద్యమకారుల ప్రచారం

*ఖమ్మం కార్పొరేషన్ , ప్రభాతవార్త*

ఖమ్మం పట్టణంలో తెలంగాణా ఉద్యమ కారుల స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణా రావు ఆధ్వర్యంలో ఖమ్మం శివారు ప్రాంతంలో గురువారం పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అనంతరం మ్యానిఫేస్టోలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండ లంలోని దానవాయిగూడెం, రామన్నగూడెం, పెద్దతండా, జలగంనగర్, నాయుడుపేట, టిఎన్‌జి వోస్ కాలనీ, మేకల సంగయ్య నగర్ , 52, 53 డివిజన్ తదితర ప్రాంతాల్లో కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లు ఇచ్చిన ఆరు గ్యారంటీలు వివరిస్తున్నారు. నిరుద్యోగులకు వెంటనే నియామ కాలు రెండుల క్షల ఖాళీల భర్తీ, మహిళలకు



ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సిలెండర్ అయి దు వందల రూపాయలకే. రైతులకు ఒకే దఫాలో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ వంటి పథకాలను వివరిస్తూ ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో బిఆం "ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను తూర్పార పడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలహామీలు వివరిస్తున్నారు. ఉద్యమకారు లకు 250 గజాల ఇంటి స్థలం, ప్రభుత్వ



నామినెటేడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు.ప్రతి ఉద్యమకారుడు ఒక్కొక్కరు పది ఓట్లు కాంగ్రెస్‌కు పడే విధంగా ప్రజలను చైతన్య పర చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చాల పద్మాచారి, భూక్యారాంబాబునాయక్, భూక్యా శ్రీనివాసనాయక్, భట్టు రాజేందర్ నాయక్, తాళ్లూరి సృజన్‌కుమార్, బాసాటి హనుమంత రావు, హేమంత్, విక్రమ్, పవన్‌కుమార్, దొడ్డా శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైన డిఏవి విద్యార్థి



*సత్తుపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం, బి. గంగారం సాయి స్ఫూర్తి డిఏవి స్కూల్ విద్యార్థులు ఇటీవల శ్రీ సత్యసాయి ట్రస్టు వారిచే నిర్వహించబడిన

మున్సిపాలిటీ స్థాయి తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా , ఈ పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. సత్తుపల్లి మున్సిపాలిటీ స్థాయిలో 27 పాఠశాలల విద్యార్థులలో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేయగా, వారిలో ఈ పాఠశాలకు చెందిన ఎన్. భవ్య నాగర్నతం, జిల్లా స్థాయిలో జరిగే వ్యాస రచన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ తణుకు శేషసాయి శ్రీ గురువారం పత్రికలకు తెలిపారు. పాఠశాల స్థాయిలో ఇంగ్లీష్ వ్యాస రచన పోటీలలో విజేతలుగా నిలిచిన ఎన్. భవ్య నాగరత్నం ప్రథమ, ఎన్. షరిష్మ ద్వితీయ, ఎం. రచన తృతీయ బహుమతులు సాధించారు. తెలుగు వ్యాస రచనలో ఎం. లావణ్య ప్రథమ, ఎం,. సుష్మిత ద్వితీయ, ఎం. జాస్మిత రెడ్డి తృతీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపల్ శేషసాయిశ్రీ తెలిపారు. సాయిస్ఫూర్తి హానర్ చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థ సారథి రెడ్డి, డిఏవి తెలంగాణ జోన్ సిఎల్. రీజనల్ ఆఫీసర్ విఎన్‌ఎన్‌కె శేషాద్రి, సాయిస్ఫూర్తి డిఏవి స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, సాయిస్ఫూర్తి కళాశాల డైరెక్టర్ డా. సిహెచ్. విజయ్ కుమార్‌లు విద్యార్థులకు అభినందలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం ఎస్సై పోటు గణేష్ తన సిబ్బందితో కలిసి సింగవరం గ్రామశివారులో గురువారం వాహన తనిఖీలు చేపట్టారు. ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌పై వస్తూ పోలీసులను చూసి కంగారు పడుతూ కనిపించగా పోలీసులు అతడిని తనిఖీ చేశారు. ఎటపాక మండలం గుండువారిగూడెంకు చెందిన భూక్యా సురేష్‌గా గుర్తించారు. అతని వద్ద 30 లీటర్‌ల నాటుసారా ఉండగా స్వాధీన పరుచుకున్నారు. దుమ్ముగూడెం మండలంలో గ్రామాలలో నాటుసారాను ఎక్కువ ధరకు అమ్ముతున్నానని చెప్పగా అతనితో పాటు 30 లీటర్‌ల నాటుసారాను ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాహన తనిఖీలలో భారీగా నగదు స్వాధీనం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు వద్ద, చెక్‌పోస్టు వద్ద పట్టణ సీఐ నాగరాజురెడ్డి తన సిబ్బందితో ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తుల నుండి రూ.96వేలు, రూ.54వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి పత్రాలు లేకుండా ఉండడం వల్ల, నగదును తీసుకువెళ్తున్న వారిని ఆరా తీస్తే పొందన లేని సమాధానం చెప్పడంతో ఈ నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ పేర్కొన్నారు.

## నాగయ్య మృతికి మల్లి బాబుయాదవ్ నివాళి



*కామేపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం గోవింద్రాల బంజరకు చెందిన మంద నాగయ్య (95) గురువారం మృతి చెందారు. నాగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందాడు. నాగయ్య మరణ వార్త తెలుసుకొని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ నాగయ్య మృతిదేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. నాగయ్య మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. నాగయ్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, షేక్ పత్తే మహమ్మద్, ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, మాలోత్ బావ్ సింగ్, రాయబారపు కవిరాజు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, కేలోత్ భాస్కర్ నాయక్, ఆడెపు బిక్షపతి, గ్రామస్తులు, రాజకీయపక్షాల శ్రేణులు కూడా నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## మద్యం తరలిస్తున్న కారు స్వాధీనం

*చింతకాని,నవంబర్23ప్రభాతవార్త*

చింతకాని మండల కేంద్రం నుండి సీతంపేటకు కారులో మద్యంను తరలిస్తున్న కారును అదుపులోకి తీసుకుని వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు చింతకాని ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సీతంపేటగ్రామానికి చెందిన నారపోగునాగయ్య తనకారులో 280క్వార్టర్లు, 9ఫుల్‌బాటిల్‌లను తీసుకుని వస్తుండగా, మార్గమద్యలో తనిఖీలు నిర్వహించడంతో వెలుగులోకి వచ్చినట్లు ఎస్ఐ తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా మద్యంను తరలించడంతో కారును స్వాధీనం చేసుకుని, అతని పై కేసు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు.

## ఓటుహక్కు వజ్రాయుధం

*చింతకాని,నవంబర్23ప్రభాతవార్త*

ఓటు హక్కు ఓవజ్రాయుధమని నాగులవంచ గ్రామంలోని శ్రీఆదర్శహైస్కూల్ ప్రిన్సిపాల్ చావాఅరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ఓటుహక్కు వినియోగం విషయంపై విద్యార్థులకు పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తల్లితండ్రులు అందరూ వారి ఓటుహక్కును వినియోగించుకునేలా విద్యార్థులు వారికి అవగాహన కల్పించాలనిఅన్నారు. ప్రజాస్వామ్యం బలోపేతానికి ఓటుహక్కు ఎంతోదోహదపడుతుందని అన్నారు. ఎన్నికల్లో తల్లితండ్రులచే ఓటు వినియోగించుకునేలా చేస్తామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడికిరణ్, పంచాయితీ కార్యదర్శి తలారిజయశ్రీ, ఉపాధ్యాయులు అమరబోయినసురేష్, బోళ్ళరేణుక,పార్వతి,( తివేణి,శ్రీనివాస్, జ్యోతి,రాధ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## సిపిఎం నేత రాసాల లింగయ్య మృతి

*నేలకొండపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:*



రాజేశ్వరపురం గ్రామ సిపిఎం సీనియర్ నాయకుడు రాసాల లింగయ్య (95) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు లింగయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ మృతుడు రాసాల లింగయ్య భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. బండి రమేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ కోసం అత్యంత విశ్వాసం, అంకితభావంతో పని చేసిన వ్యక్తి రాసాల లింగయ్య అని ఆయన చెప్పారు. రాసాల లింగయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. రాసాల లింగయ్య ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని ఆయన కోరారు. మృతుడు రాసాల లింగయ్య భౌతికాయంను సందర్శించి నివాళులు అర్పించిన వారిలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఎర్రబోయిన భారతి, రాసాల కనకయ్య, రాసాల నవీన్, యలమద్ది వెంకటేశ్వరరావు, యలమద్ది లెనిన్ తదితరులు ఉన్నారు.

## మెచ్చా ఎన్నికల ప్రచారంలో అపశృతి

### ప్రచారంలో కుప్పకూలిన బిఆర్ఎస్ నాయకుడు

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం రాత్రి అశ్వారావుపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అపశృతిచోటుచేసుకుంది. ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షుడు ప్రచారంలో కుప్పకూలి మరణించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామంలో మెచ్చా నాగేశ్వరరావు బుధవారం ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో ప్రచార రథంపై ఉన్న మల్లాయిగూడెం గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు గన్ను రమేష్(47) ప్రచార రథంపైనే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. పక్కనే ఉన్న వారు సొమ్మసిల్లి పడిపోయాడేమోనని పరిశీలించగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించినట్లు గుర్తించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. దీంతో గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో విషాదం అలముకుంది. రమేష్ మృతిపట్ల ఎమ్మెల్యే మెచ్చా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## బస్సు, లారీ ఢీ

*వైరా,నవంబర్23,ప్రభాతవార్త:*



వైరా మండలం తాటిపూడి గ్రామ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న బస్సు, లారీ ఢీకొనడంతో తృటిలో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే జగ్గయ్యపేట నుంచి వస్తున్న లారీ ఎదురుగా వస్తున్న బస్సును తాటిపూడి సమీపంలో ఢీకొనడంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో తృటిలో ప్రమాదం తప్పింది.

## 26న ఆర్కేపురం లో 1008 కార్తీక దీపోత్సవం

*కామేపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవస్థానం లో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భముగా ఈ నెల 26న సాయంత్రం 6 గంటలకు 1008 కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హనుమాన్ భక్తమండలి కన్వీనర్ భైరోజు శ్రీనివాస చారి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## నేడు అహోబిలమఠంలో శ్రీ మహాలక్ష్మీ హోమం

**భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో గల అహోబిల మఠంలో శుక్రవారం సిరుల తల్లి శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ఆవిర్భవించిన శుభదినం సందర్భంగా శ్రీమహాలక్ష్మి హోమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన అర్చకస్వామి కృష్ణచైతన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాలక్ష్మి ఆరాధన అత్యంత విశేషమైనదని, గత తొమ్మిది సంవత్సరాలుగా మనం అత్యంత వైభవంగా కార్తీక శుద్ధ ద్వాదశి నాడు మహాలక్ష్మి హోమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. కావున భగవద్ బంధువులు తప్పకుండా పాల్గొని, స్వామి అమ్మవారి అనుగ్రహం పొందగలరని ఆకాంక్షించారు. హోమం అనంతరం అన్న ప్రసాద వితరణ జరుగునని, కార్తీక మాసంలో నృసింహా స్వామి సన్నిధిలో అన్న ప్రసాదాన్ని స్వీకరించడం చాలా మంచిదని తెలిపారు.

## సాయి మందిరంలో అన్న సమారాధన



**భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరములో గురువారం కార్తీక మాసం పురస్కరించుకొని ఉదయం బాబావారికి పాలతో అభిషేకం అర్చనలు జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణ ఆభరణాలు ధరింపజేశారు. కురిచేటి పాండురంగారావు జ్ఞాపకార్థం వారి కుమార్తె ఉప్పల శారద, కుమారులు కురిచేటి జనార్దన్ దంపతులు, కురిచేటి రామచంద్ర మూర్తి దంపతులు, కురిచేటి శ్రీనివాసరావు దంపతులు అన్నదానం జరిపారు. ఈ అన్నదాన ప్రసాదాన్ని సుమారు 2,700 మంది స్వాములు, భక్తులు స్వీకరించారు. కురిచేటి శ్రీనివాసరావు రజనీ దంపతులను ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు మాగంటి ప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్ శాలువాతో సత్కరించి బాబా వారి మెమోంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పొదెం గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం



**చర్ల ప్రభాతవార్త:**

కాంగ్రెప్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపే లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేసారు. అయిల్ బంక్ ఏరియా ఎంపిడిఓ ఆఫీస్ ఏరియా కాలేజ్ రోడ్ మెయిన్ సెంటర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**-రాజ్యాంగం నుండి వచ్చిన ఓటు హక్కు చాలా శక్తివంతమైనది**

**-సానికొమ్ము శంకర్‌రెడ్డి**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన జరిగే పోలింగ్ కనీసం 90 శాతం ఓట్లు పోలయ్యే పరిస్థితి కల్పించాలని సానికొమ్ము శంకర్‌రెడ్డి అన్నారు. సాధారణంగా సగటున ఎన్నికల్లో పోలింగ్‌లో మరణించిన 70 శాతం మధ్యలోనే ఉంటుందని, దీని బట్టి సుమారు 30 శాతం ఓటింగ్ దూరంగా ఉంటున్నారని అన్నారు. ముఖ్యంగా చదువుకున్న వారిలో ఎక్కువ శాతం మారోడు హక్కు వినియోగించడం లేదని అదికారులు స్పష్టం చేస్తున్నారు. విద్యావంతులు ఓటింగ్‌లో పాల్గొనకపోవడం వలన సమర్థులైన అభ్యర్థులు విజయం సాధించలేకపోతున్నారని అన్నారు. సాధారణంగా మేధావులు విద్యావంతులు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేసే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఎన్నికల్లో నిజాయతీ గల వారు విద్యావంతులు, మేధావులు తమ ఓటు వేయడమే కాకుండా నిరక్షరాశులు నిరుపేదలు కూడా వేయాలని , ఓటింగ్ శాతం పెరగాలని, అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని తెలిపారు.

# నువ్వా నేనా 'సై'



**-ఇల్లెందులో ఛైర్మెన్ వర్సెస్ మాజీ వైస్‌ఛైర్మెన్**

**-హస్తాన్ని మడతెడతానంటున్న మడత**

**-కారును ఖతంచేయడమే లక్ష్యమంటున్న ఛైర్మెన్**

**-పట్టణంలో పోటాపోటీగా ప్రచారాలు**

**-పగలు ప్రచారాలు...రాత్రి మంతనాలు**

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందులో శాసనసభ ఎన్నికలు మినీ పురపాలక ఎన్నికలుగా మారాయంటే అతిశయోక్తి కాదనే చెప్పొచ్చు..మొన్నటి వరకు ఎటూ మద్దతు తెలుపని మడత వెంకట్‌గౌడ్ ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు భారాసకు రాం..రాం చెప్పడంతో మడత గులాభీ గూటికి చేరారు. గత మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఒకరిపై ఒకరికి ఉన్న భేషజాలను శాసనసభ ఎన్నికల ప్రచార వేదికగాబయట పెట్టుకుం టుండటం గమనార్హం. వాస్తవానికి ఇల్లెందు పట్టణంలో మడత చెరకముందు వరకు స్తబ్దతగా ఉన్న ప్రచారం మడత వెంకట్‌గౌడ్ చేరిక తర్వాత ప్రచారానికి కొత్తఊపు వచ్చిందనే చెప్పొచ్చు. అటు మున్సిపల్ ఛైర్మెన్ హస్తం చేయిపట్టుకున్ననాటి నుంచి ఇటు వార్డులతో పాటుగా పరిసర ప్రాంత గ్రామాల్లోనూ తనదైన శైలిలో పావులు కదుపుతూ ముందుకు సాగుతూ అసమ్మతులను పార్టీలో చేర్చుకుంటున్నారు. ఐతే ఇప్పుడు జరుగుతున్న ప్రచారంనకు సంబందించి మరీ ముఖ్యంగా ఇల్లెందు పురపాలకం పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థుల కంటే కూడా మున్సిపల్



ఛైర్మెన్, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ మడత వెంకట్‌గౌడ్‌కనే చెపుకోవచ్చు. పట్టణంలోని వార్డుల్లో ఒకరికి మించి మరొకరు అన్నట్లుగా జనసమీకరణను చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అంతే కాదు ప్రచారాల్లో మడత వెంకట్‌గౌడ్ ఒకడుగు ముందుకు వేసి ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుపై తన దైన శైలిలో వాగ్బానాలను సందిస్తున్నారు. ఇల్లెందు పురపాలకం పరిధిలో 15వేలకు పైచిలుకుగా కారుకు మెజార్టీ తెప్పిస్తానని మరీ సవాళ్ల విసురుతున్నారు. రెండు పార్టీలకు సంబందించిన కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు సైతం తమ నాయకుడిని గెలిపించుకునేందుకు ఎవరికి వారే శాయశక్తులా పనిచేస్తున్నారు. ఇదిలా ఉంటే బస్తీలో ప్రజలు మాత్రం మంచి జోష్‌గా ఉన్నారు. ప్రచారం అనగానే అభిమానంతో వచ్చే రోజులు పోయిన విషయం తెలిసిందే రోజుకు రూ.300వరకు ఒక్కరికి ఇస్తుండటంతో ప్రజలు రోజుకోపార్టీ పూటకో కండువా మార్చుకుంటూ ప్రచారంలో పాల్గొంటుండటం విశేషం. ఇదిలా ఉండగా పగలంతా మంది మార్భలంతో అట్టహాసంగా ప్రచారాలు నిర్వహిస్తూనే రాత్రి సమయంలో గ్రామాలు, వార్డులకు చెందిన నాయకులతో మంతనాలను జరుపుతున్నారు. వార్డులో ఎవరు అనుకూలంగా ఉన్నారు ఎవరు అనుకూలంగా లేరు అనే అంశాలపై చర్చించి పార్టీకి వ్యతిరేకంగా ఉన్నవారిని బుజ్జగించే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతుండటం చెప్పుకోదగ్గ విషయం. ఈ నేపథ్యంలోనే ఎప్పుడు ఎవ్వరు ఏ పార్టిని వీడతారో ఏ పార్టీలో చేరతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా ఇల్లెందు శాసన సభ ఎన్నికలు కాస్త ప్రస్తుతానికి ఛైర్మెన్, మాజీ వైస్ ఛైర్మెన్‌కు మధ్య పోటీగా మారిందని పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. చివరకు ఎవ్వరు నెగ్గుతారో చూడాలంటూ ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

# వర్గీకరణను నిర్లక్ష్యం చేసిన పార్టీలను ఓడించాలి

**గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌ను ఇంతకాలంగా నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని ఎంఎస్పి జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్యమాదిగ అన్నారు. గూడూరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో విశ్వరూపసభలో హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోదీకి మద్దతుగా మాదిగలు, మాదిగ ఉపకులాలు తమ ఓటును బిజెపికి వేసి ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా అటు వైఎస్సార్సీపి, ఇటు బిఆర్ఎస్ ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో కనీసం తీర్మానాలు కూడా చేయని పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణా రాష్ట్రంలో సిఎం కెసిఆర్ దొరల పోకడతో మాదిగ, మాదిగ ఉపకులాలను తీవ్రంగా



అణచివేసారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ కొరకు ఒక ప్రత్యేక కమిటీని వేసి వచ్చే పాం ్లమెంటు సభల్లో వర్గీకరణకు చట్టబద్దత తెస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చిన క్రమంలో ఎమ్మార్పీ ఎస్ అధినేత మందకృష్ణమాదిగ ఎమ్మార్పీఎస్ పక్షాన ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ సమావేశంలో ఎంసిపి రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్య, బిజెపి మండల అధ్యక్షుడు మోతీలాల్, మాజీ జెడ్పీటిసి ధర్మారెడ్డి, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఛైర్మన్‌గా పల్లె సురేష్

**గంగారం, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని కోమట ్లగూడెంలో కోదండ ొరామాలయ కమిటి, జెడి ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజి గ్రంథాలయ ఛైర్మన్‌గా అదే గ్రామానికి చెందిన పల్లె సురేష్‌ను నియమించారు. ఈ మేరకు ఛైర్మన్‌గా ఆయన భాధ్యతలు చేపట్టి మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పాటుపడతానన్నారు.

# ప్రజలారా దగా చేసిన బిఆర్ఎస్,బిజెపి పార్టీలను ఓటించండి

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

ప్రజలారా దగా చేసిన బిఆర్ఎస్,బిజెపి పార్టీలను ఓటించండని హన్మకొండ,వరంగల్ జిల్లాల కన్వీనర్ మరియు రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. గురువారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కరపత్రం ఆవిష్కరణ సందర్భంగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ దోపిడీ,అవినీతి పాలనతో 10 సంవత్సరాలు దోచుకున్న కల్వకుంట్ల ప్రభుత్వాన్ని అందులో భాగస్వాములైన నాయకులందరినీ ఓడించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వరంగల్ హనుమకొండ జిల్లాల పిలుపునిస్తున్నది. తెలంగాణ రాష్ట్రాన్ని కోరుకున్న ఉద్యమకారులకు, ప్రజలకు ప్రజాస్వామ్య పాలన, జీవనోపాదులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు,చిన్న సన్నకారు మధ్యతరగతి రైతులకు సాగునీరు అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధిని అందరికీ సరైన ఆదాయం,ఉచిత విద్య,వైద్యం మొదలగు అనేక ఆశయాలతో ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న ప్రజల ఆశయాలను,ఆకాంక్షలను,ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వందల కోట్ల రూపాయల సంపదను వందలాది ఎకరాల భూములను బిఆర్ఎస్ నాయకులు సొంతం చేసుకున్నారు. నీటి ప్రాజెక్టులలో వేల కోట్ల రూపాయల కాకతీయ మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టులలో కల్వకుంట్ల ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడింది.రాష్ట్రంలో నిరంకుశ పాలన అమలుపరిచి ప్రశ్నించిన వారిని అణిచివేసి నిర్బంధించింది.ఆదివాసీ గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆదివాసి



గిరిజన ప్రజలను అక్రమ కేసులు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం చిత్రహింసలకు గురిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిజెఏసీ జనగాం కుమారస్వామి, టిపిజెఏసీ ఉమ్మడి వరంగల్, హన్మకొండ జిల్లాల కో కన్వీనర్ బి.రమాదేవి, టిపిజెఏసి వరంగల్ జిల్లా బాధ్యులు బాలరాజు పాల్గొన్నారు.

# లంబాడి జాతిని హేళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు

ఖానాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త

లంబాడీలను చులకనగా చూస్తూ చుక్క, ముక్కకు ఆశపడే జాతి అని అవమానపరిచేలా రేవంత్‌రెడ్డిని ఓటుతో బుద్ధిచెబుతామని ఓడీసీ ఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణ కేడు జిల్లాలో జరిగిన కాంగ్రెస్ సభలో లంబాడీల కుల దైవమైన సేవాలాల్ మహారాజ్ ఫోటోను బహూకరిస్తుంటే ఫోటోను పక్కకు నెట్టేసి లంబాడీ నాయకులను నెట్టేసి దురుసు ప్రవర్తన



చూపించాడన్నారు. తెలంగాణ జాతి మొత్తం ఏకమై కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి లంబాడీ జాతికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్యజగన్‌నాయక్, ఖానాపురం మండల సర్పంచ్‌లు బాదావత్ బాలకిషన్, గుగులోతు సుమన్‌నాయక్, భూక్య పద్మావతి వెంకన్న నాయక్, మండల యూత్ అధ్యక్షులు బానోతు శ్రీనివాస్‌నాయక్, నాయకులు తేజావత్ బాలు నాయక్, తేజావత్ సురేష్‌నాయక్, అజ్మీర వినోద్‌నాయక్, దేవేందర్‌నాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఖానాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం సీఈవో అంజనేయులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని, తేమశాతం 17 ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజు, వినయ్, వీరేష్, హమాలీలు దేవా, కుమార్, లింగయ్య, రూప్‌సింగ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి 50 మంది బీఆర్ఎస్‌లోకి చేరిక




ఏటూర్‌నాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన మాజీ వార్డు మెంబర్ వావిలాల ఎర్ర ముత్తయ్య కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సుమారు 50 మంది బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. వీరికి ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు (లక్ష్మణ్) వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. వలీ బాబా,ఖాజా పాషా, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, రైతు కోఆర్డినేటర్ దనపునేని కిరణ్, సప్పిడి రాంనర్సయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, లాలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిసిన మావోయిస్టు పోస్టర్లు





వెంకటాపురం(నూగూరు), నవంబర్23,ప్రభాతవార్త:

మండల పరిధిలోని టేకులబోరు సమీపంలోని బల్లకట్టు వద్ద సాయంత్రం సమయంలో ప్రధాన రహదారి వెంబడి మావోయిస్టుల వారోత్సవాల సంబంధించిన కరపత్రాలు వెలవడం కలకలం సృష్టించింది.ఆ కరపత్రాల్లో మావోయిస్టులకి సంబంధించిన 23వ పిఎల్‌జిఎ వార్షికోత్సవాలు విజయవంతం చేయలని విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి కమోండో,డ్రోన్,హెలికాప్టర్ బాంబు దాడులని పిఎల్‌జిఎ సహసోపేతంగా తిప్పికొట్టి పార్టీని ప్రజలని రక్షించుకుందాం అని,గ్రామాలల్లో ఇన్ఫార్మర్ వ్యవస్థను ధ్వంసం చేసి గ్రామస్థాయి కమీటీలని బలోపేతం చేసి ప్రజలన సంఘటితం చేస్తాం అని పోలీసుల క్యాంప్‌లకు,బుటకపు ఎన్‌కౌంటర్లకి, ప్రభుత్వం బూటకపు అభివృద్ధి కి వ్యతిరేఖంగా ప్రజలని విస్తృతంగా కదిలించాలని డిశంబర్ 2 నుండి 8 వరకు జరిగే వారోత్సావాలను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు గెరిల్లా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ఆకరపత్రాల్లో పేర్కొన్నారు.ఎన్నికలు సమయం సమీపిస్తున్న సమయంలో మావోయిస్టు వారోత్సావాలకి సంబంధించిన పోస్టర్లు వెలవడంతో ఏజెన్సీలో అలజడి మొదలైంది పోలింగ్‌కి దగ్గరకి వస్తుండంతో పాటు మావోయిస్టుల వారోత్సావాలు సైతం దగ్గర్లో ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుంది అని గిరిజన గ్రామాలు గిరిజన గ్రామాల్లో భయం నెలకొంది ఇంతకి ముందు పోస్టర్లు వెలవని ప్రదేశంలో పోస్టర్లు దర్శనం ఇవ్వడం,ఇప్పటికే యాక్షన్ టీమ్‌లు సంచరిస్తున్నాయి అని పోలీసులు పోటోలతో పోస్టరులు విడుదల చేయడంతో ఏజెన్సీలో ఏం క్షణంలో ఏం జరుగుతుంది అనే భయంలో సామాన్యులు ఉన్నారు.

## 3వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన టిఆర్ఎస్ మహిళలు



నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

పెద్దన్న గెలుపు కోసమై నర్సంపేట 3వ వార్డులో ఇంటింటా ప్రచారం టౌన్ టిఆర్ఎస్ మహిళా ఇన్చార్జ్ దార్ల రమాదేవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పెద్దన్నకు తను చేసే అభివృద్ధికి ప్రతి ఒక్కరం ఓటు వేస్తామని 3వ వార్డు ప్రజానీకం ముక్తకంఠంతో చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బీరం నాగిరెడ్డి రజిత, రెడ్డి, టౌన్ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, వడ్లకొండ స్వరూప, సరిత, శైలజ, రేణుక, సరళ, టౌన్ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## పెద్ది గెలుపొందాలంటూ దుర్గామాత గుడిలో పూజలు



చెన్నారావుపేట, నవంబర్ 23. ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపొందాలంటూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం పూజలు నిర్వహించారు. ఈ మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాలో దుర్గామాత గుడివద్దకు చేరుకున్నారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. అభివృద్ధి ప్రధాత పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇందుకు దుర్గామాత ఆశిస్సులు ఉండాలని వారు వేడుకున్నారు. అనంతరం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జున్నుతుల రాంరెడ్డి, జడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, భద్రునాయక్, మహేందర్‌రెడ్డి, మూడు రమేష్, నరేందర్, రాసమల్ల సతీష్, గుగులోతు రాజు, గట్ల క్రిష్ణయ్య, కుమారస్వామి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజు కొనసాగిన మండల పూజా మహాన్నదానం



నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

స్థానిక నర్సంపేట పట్టణంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఎనిమిదవ రోజు మహాన్నదాన కార్యక్రమంలో దాతలుగా అల్లంకి రాజేశ్వర్, రాధిక దంపతుల కుమార్తె ఉషశ్రీ జన్మదిన వేడుక సందర్భంగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి అయ్యప్పస్వామి విగ్రహానికి అభిషేకాలు చేస్తూ పూలు, కుంకుమ, పసుపు, అగరత్తులతో జ్యోతి ప్రజల చేస్తూ నైవేద్యం సమర్పించారు. మాలధర స్వాములకు భక్తులకి ఘనంగా మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, శ్రీధర్, రాము, గోపి, లక్ష్మి అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.




## వెయిట్ లిఫ్టింగ్‌లో సౌత్‌జోన్‌కు ప్రియదర్శిని విద్యార్థిని ఎంపిక



కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 23 – ప్రభాతవార్త:
ఈ నెల 22వ తేదీన వరంగల్ కిట్స్ కాలేజీలో జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో 45 కేజీల విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కాలేజీ బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న సీహెచ్ గంగాభవాని సౌత్‌జోన్, వెస్ట్ జోన్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్‌లో, నన్నయ యూనివర్సిటీ రాజమండ్రిలో జరిగే సౌత్‌జోన్‌కు ఎంపికైందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సహింపాషా, వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీడీ కాశిమళ్ల రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాడవాడలా ప్రచారం చేస్తున్న కంచర్ల

### బీఆర్ఎస్‌కు పెరుగుతున్న జనాదరణ



చుంచుపల్లి, నవంబర్ 23 – ప్రభాతవార్త:
ఎన్నికల ప్రచారంలో భాగంగా జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో వాడవాడలా ప్రచారం విస్తృతంగా చేస్తున్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. పెనగడప గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీకి చెందిన సడియం ప్రమీల, రాజమ్మలు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

## బదావత్‌తండాలో ఇంటింటి ప్రచారం

చుంచుపల్లి, నవంబర్ 23 – ప్రభాతవార్త:
మండలంలోని ఎన్‌కేనగర్ (బదావత్ తండా) పంచాయతీలో ఎంపీపీ బదావత్ శాంతి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బీరప్ప ఆలయ నిర్మాణానికి భూమిపూజ

చంద్రుగొండ, నవంబర్ 23 – ప్రభాతవార్త:
మండలంలోని దామరచర్ల గ్రామంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో వారి ఆరాధ్య దైవం బీరప్ప ఆలయం నిర్మాణానికి గురువారం ఆ సంఘం మండల అధ్యక్షుడు సంగొండి రాఘవులు, కురుమలు ఆచారగా రాజుగా పిలువబడే జేగురు మహేష్, ప్రధాని జేగురు ముత్తయ్య ఆధ్వర్యంలో వేద పండితుల విప్పర్ల కృష్ణమూర్తి భాస్కరశర్మ వేణులతో భూమిపూజ చేపట్టారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామంలోని పురుషులు, మహిళలు కుటుంబ సమేతంగా ఉదయాన్నే భక్తి శ్రద్ధలతో ఆలయ నిర్మాణ పూజ కోసం అక్కడికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం మండల అధ్యక్షుడు, పెద్దలు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా మా ఆరాధ్య దైవం అయిన బీరప్ప గుడి నిర్మాణం కోసం గ్రామంలో పలు మార్లు పెద్దలతో చర్చించి గురువారం భూమిపూజతో పాటు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం కురుమ కులానికి చెందిన 280 ఇండ్లు ఉండగా ప్రతీ ఇంటికి రూ.5 వేలు చొప్పున విరాళాలు సేకరించి సుమారు రూ.20 లక్షలకు పైగా వ్యయంతో గుడిని నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి దాతలు ఎవరైనా విరాళాలు ఇచ్చే వారు ఉంటే కమిటీ వారిని సంప్రదించి ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించి స్వామి ఆశీసునసలు పొందాలని కోరారు. కురుమ సంఘం కోరిన విధంగా మనమందరం బీరప్ప గుడి నిర్మాణానికి విరాళాలు అందజేసి స్వామి ఆశీస్సులు పొందుదాం.



## మున్నూరుకాపు వనమహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ



లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 23 – ప్రభాతవార్త:
ఈ నెల 26వ తేదీన ఆదివారం నాడు మున్నూరుకాపు కార్తీకతక వన మహోత్సవం కొత్తగూడెంలో జరగనుంది. కొత్తగూడెం నుంచి పాల్వంచ వెళ్లే దారిలోని మామిడితోటలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఈ మహోత్సవం జరుగుతుంది. వన భోజన సమారాధనకు ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విశిష్ట అతిథిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు, అతిథులుగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, అపెక్స్ కమిటీ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తంలు హాజరవుతారు. ఇందుకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ఎంపీ రవిచంద్ర గురువారం సాయంత్రం సంఘం ప్రముఖులు ఎడవల్లి కృష్ణ, కాపా హనుమంతరావు, ఎల్.గోపాలకృష్ణయ్య, సత్యనారాయణ, ఆది కోటేశ్వరరావు, బండ్ల నకుల్ తదితరులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఏర్పాట్లలో నిమగ్నమైన సిబ్బందికి పలు సూచనలు చేశారు. సలహాలు ఇచ్చారు.

## లావాదేవీలకు విధిగా బ్యాంకు స్టేట్‌మెంట్ తీసుకోవాలి

### ఎస్‌బీఐ మేనేజర్ రాజేంద్రనాయక్

ములకలపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:
ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపధ్యంలో బ్యాంకులో రూ.50వేల కంటే ఎక్కువ నగదు డ్రా చేసుకునే వారు తప్పకుండా బ్యాంకు స్టేట్‌మెంట్ తీసుకోవాలని ఎస్‌బీఐ ములకలపల్లి బ్రాంచి మేనేజర్ రాజేంద్రనాయక్ గురువారం తెలిపారు. నగదుకు సంబంధించిన ఆధారాలు ఉండాలనే నిబంధనలు ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో నగదు తీసుకువెళ్లేవారు ఇబ్బందులు పడకుండా బ్యాంకులో లావాదేవీలు జరిపిన సమయంలోనే బ్యాంకు నగదు తప్పకుండా అకౌంట్ స్టేట్‌మెంట్ తీసుకోవాలని సూచించారు. లావాదేవీలు జరిపే ఖాతాదారులు బ్యాంకుకు వచ్చేటప్పుడు విధిగా పాస్‌బుక్ తీసుకురావాలని సూచించారు.



## పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల విధులు చాలా కీలకమైంది

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 23 – ప్రభాతవార్త:
పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు విధులు చాలా కీలకమైందని ఎన్నికల పరిశీలకులు కమల్‌కిషోర్, గణేష్, హరికిషోర్ అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతీ అంశాన్ని నిశితంగా పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న ఒకే ప్రాంతంలో అదనపు పరిశీలకులను నియమించ నున్నట్లు చెప్పారు. దాదాపు 310 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించి నట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు, కనీస మౌలిక సౌకర్యాలు, వీల్‌చైర్లు లాంఛ పరిశీలన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీవో శ్రీనివాసరావు, ఎల్‌డీఎం రామిరెడ్డి, మాస్టర్ ట్రైనర్లు సాయికృష్ణ, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.




## ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 23 – ప్రభాతవార్త:
స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ కాలేజీలో సాగి వెంకన్న కళాబృందంచే ఓటుహక్కు వినియోగంపై గురువారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఓటు వినియోగించుకోవాలని మాట పాటలు ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీమ్ లీడర్ సాగి వెంకన్న, పమ్మి రవి, యంగల కుమారి, బొమ్మెర ముత్యం, గోవింద గురవయ్య, నకిరికంటి వెంకటేశ్వర్లు, కొండ్రు హస్సేన్ తదితర బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ పాషా, వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీడీ కాశిమళ్ల రమేష్‌లు పాల్గొన్నారు.





# కాంగ్రెస్‌కు మద్ధతు తెలిపిన ముస్లిం సంఘాల జెఏసి



**మహబూబాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త**

మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళినాయక్‌కు తెలంగాణ ముస్లిం సంఘాల జెఏసి, జమాతే ఇస్లామి, జమీయత్ ఉలేమా, ఇస్లాహే మాషిరా సంఘాల నాయకులు అహ్మద్‌ఖాన్, ఎం.డి ఇక్బాల్, అబ్దుల్ లతీఫ్, ఖాజా షబ్బీర్, ఎస్.కె ఫయాజ్‌లు గురువారం సమావేశమై మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వక్ఫ్ భూములు, ఆస్తుల రక్షణ హామి, స్థానిక సంస్థలలో నామినేట్ పోస్టులు, ముస్లిం,మైనార్టి యువకులకు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. పట్టణంలో షాధీఖానా నిర్మించాలని, జనాభా దమాషా ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు, మైనార్టీ యువకులకు ప్రైవేట్, ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ అవకాశాలు, మైనార్టీ విద్యార్థులకు ప్రతి యెటా స్కాలర్‌షిప్‌లు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎం.డి ఖలీల్, ఎస్.కె చాంద్, నజీర్, జాకీర్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతాలు



**మరిపెడ, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని శ్రీరామాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. తమ కుటుంబం సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. దీంతో రామాలయంలో భక్తుల సందడి నెలకొంది. పండితులు భక్తులకు సామూహిక పూజలు నిర్వహించారు. దీంతో రామాలయ వీదిలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పూజా కార్యక్రమంలో కాలం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, పట్టణంలోని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జమాండ్లపల్లి పాఠశాలకు హెచ్.ఎం కిషన్‌నాయక్ బీరువా బహుకరణ



**మహబూబాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న గుగులోతు కిషన్‌నాయక్ తన కూతురు జ్ఞాపకార్థంగా రూ.10వేల బీరువాను పాఠశాలకు బహుక రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల విద్యాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పుడే విద్యార్థులకు సౌకర్యవంతంగా బోధన చేయవచ్చన్నారు. పిల్లలు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ జమాండ్లపల్లి ప్రధానోపాధ్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం రోజారాణి, మహేష్, ప్రభావతి, సరిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టుపైనుంచి పడి గీతకార్మికుడు మృతి



**జఫర్‌గడ్, నవంబరు 23 ప్రభాతవార్త :**

మండలంలోని ఉప్పుగల్ గ్రామానికి చెందిన నాయిని కుమారస్వామి(50) ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతిచెందిన సంఘటన గురువారం జరిగింది. సంఘటనకు సంబంధించి గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగల్ గ్రామానికి చెందిన కుమారస్వామి రోజుమాదిరిగానే గ్రామంలోల ఊరు చివరన గల దేవాలయం దగ్గరలోగల వనంలో తాటికల్లు తీయడానికి వెళ్లాడని, తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా మోపు జారడంతో ఒక్కసారిగా పైనుంచి కిందపడడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. కాగా, మృతుడు కుమారస్వామికి భార్య సుజాత, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని, వారు నిరుపేద కుటుంబానికి చెందిన వారని ప్రభుత్వం ఆర్థికంగా సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు, గౌడసంఘం నాయకులు కోరారు.

# చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు

**ప్రభాతవార్త- సుబేదారి:**

వరంగల్ వెస్ట్ పరిధిలో గల కాజీపేట, డీజిల్ కాలనీ, సిఎస్ఆర్ గార్డెన్ వద్ద గల చెక్ పోస్టునును వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్ రావు గవండే గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది, బిఎస్ఎఫ్ పోలీసులకు పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలీస్ వాహనాలతో సహా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన వాహనాలను సైతం తనిఖీ చేయాలన్నారు. సీసీ కెమెరాల పని తీరును



ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రావాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.




## హోం ఓటింగ్‌ను వినియోగించుకున్న 701 మంది

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 23 – ప్రభాతవార్త:**

దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్దులకు ఇంటి నుంచి ఓటుహక్కు వినియోగానికి అవకాశం కలినపంచగా గురువారం వరకు 701 మంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్దులు 766 మందికి ఫారం 12డీ ద్వారా హోం ఓటింగ్‌కు అవకాశం కల్పించినట్లు చెప్పారు. గురువారం నాటికి 701 మంది తమ ఓటుహక్కు వినియోగించెకున్నారని అన్నారు. మిగిలిన 65 మంది హోం ఓటర్లు ఈ నెల 24వ తేదీన వినియోగించుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. హోం బ్యాలెట్ వినియోగానికి పటిష్ట బందోబస్తు, వీడియోగ్రఫీ నడుమ ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

## సాధారణ ప్రసవాల పెరుగుదలకు కృషి చేయాలి



**గార్ల, నవంబర్ 23 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరుగుదలకు వైద్యసిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ అంబరిషా సూచించారు. మండల పరిధి ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్షసమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆపరేషన్ లేకుండా సాధారణ ప్రసవాలపై గర్భిణీ మహిళలకు అనుమానాలు, భయాలు లేకుండా పూర్తి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకాన్ని పెంచేవిధంగా ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణీ మహిళలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు, చికిత్సలు, సలహాలు తీసుకునే విధంగా చూడాలని అందుకు వైద్యసిబ్బంది ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం ఏఎన్‌సిఎస్‌లకు న్యూట్రీషియన్ కిట్‌లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జి.రవి, అబ్దుల్ రావూఫ్, సిహెచ్‌ఓలు కృష్ణార్జునరావు, సక్కుబాయి, హెచ్ఈఓ శ్రీహరి, డిపిఓ రుకుముద్దిన్, పిహెచ్‌సి వైద్యులు, వైద్యసిబ్బంది, ఇస్మాయిల్‌బేగ్, తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని శివరామపురం గ్రామంలోని సుభాష్ తండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం బాదవత్ లచ్చు నాయక్, లకావత్ బాలు, భూక్యా విష్ణు కాంగ్రెస్ పార్టీ వీడి మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధికార ప్రతినిధి తాల్లపల్లి సంతోష్ గౌడ్, సర్పంచ్ చెదుపాక కుమార్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్ నాయక్, నాగపూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి పట్టం కట్టాలి





**-సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం**

**-కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు**

**-పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 23 ః**

అభివృద్ధికి పట్టం కట్టాలని పినపాక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇస్తే నియోజవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మునుపెన్నడూలేని విధంగా ఎంతో అభివృద్ధి సాధించామని, ప్రతి కుటుంబం ఏదో రూపంలో ప్రభుత్వ సహాయం పొందుతున్నాయని అన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని, అందరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నో అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పాలన ఎలా ఉందో తెలంగాణ ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ స్కీమ్‌లను నమ్మి మోసపోవద్దన్నారు. సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. తొలుత ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు రేగా కాంతారావుకు స్వాగతం పలికి పుల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## అభ్యర్థుల ఖర్చుల రిజిస్టర్‌ను పరిశీలించిన ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ అజయ్‌లాల్‌చంద్‌సోనేజీ

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 23 ః**

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం పినపాక నియోజకవర్గం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల ఖర్చుల వివరాల రిజిస్టర్ ఎన్నికల ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ అజయ్‌లాల్‌చంద్‌సోనేజీ పరిశీలించారు. ఆయన మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నామినేషన్ వేసిన వేసిన అభ్యర్థులు నామినేషన్ వేసిన అప్పటి నుండి ఇప్పటి వరకు ఖర్చు చేసిన వివరాల నమోదు రిజిస్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఏఆర్వో రాఘవరెడ్డి, ఎక్స్పెండేచర్ టీమ్ మహేష్, టీచర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీఎస్ పాఠశాలలను తనిఖీ చేసిన ఐటిడిఏ అధికారి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామపంచాయతీలో ఉన్న ఆవాస గ్రామాలైన తోగ్గూడెం, రాజగుంపు, గౌరవరం పాఠశాలలను భద్రాచలం ఐటిడిఏ జీసీడీవో అధికారి మంగతాయారు గురువారం తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, రాగిజావాపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను ఆమె పరీక్షించారు. విద్యార్థుల యొక్క తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ నోట్ పుస్తకాలను పరిశీలించారు. ప్రతి రోజు విద్యార్థులు బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లెర్న్ ఏ, వర్డ్ ఏ, డే ప్రోగ్రాం గురించి ఉపాధ్యాయులు, పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం బీ.రవి, ఎల్.భాస్కర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గులాబీ జెండాకు అన్ని వర్గాల అండ..

**- గూడెం అభివృద్ధి నా హయాంలోనే జరిగింది**

**- ప్రజా శ్రేయస్సే నాకు ముఖ్యం**

**- అభివృద్ధి కొనసాగాలంటే వనమా గెలవాలి**

**- ఎన్నికల ప్రచారంలో వనమా, ఎడవల్లి**





**పాల్వంచ, నవంబర్ 23 - ప్రభాతవార్త:**

గులాబీజెండాకు అన్ని వర్గాల అండ ఉందని నియోజకవర్గంలో గెలుపు తనదేనని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత తనకే దక్కుతుందని, ప్రజలను ఓటు అడిగే హక్కు కూడా తనకే ఉందని కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి, వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పాల్వంచ పట్టణంలోని గాంధీనగర్, శ్రీనగర్, చాకలి బజార్, సబ్‌స్టేషన్ ఏరియా, టీచర్స్ కాలనీ, ఒడ్డుగూడెం, గట్టాయిగూడెం, గొల్లగూడెం, రాంనగర్, మార్కెట్ ఏరియా, 9వ వార్డు, బొల్లోరిగూడెం, ప్రశాంతినగర్ కాలనీ, రాహుల్‌గాంధీనగర్, శ్రీనివాసనగర్, కుంటి నాగులగూడెం, బంజారా కాలనీల్లో విస్తృతంగా పర్యటించి వనమా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణతో కలిసి ప్రజలను ఓటు అబ్యర్థించారు. ఈ ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో వనమా మాట్లాడుతూ... వార్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన తాను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేయడంతో పాటు అనేక ఉన్నత పదవులను చేపట్టినప్పటికీ తన నియోజకవర్గ ప్రజలను మాత్రం మరవలేదన్నారు. తాను ఎక్కడ ఉన్న ఏ పదవిలో ఉన్న నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల బాగోగుల కోసమే ఆలోచిస్తానని అన్నారు. తన శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే ఆలోచిస్తానని, ప్రజల మధ్యనే ఉంటానరని అన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలతో కలిసి నడిచానని ముందు కూడా నడుసానతనని అన్నారు. అతడు నియోజకవర్గ అభివృదినద తన హయాంలోనే జరిగిందని, అభివృద్ధిని చూసి ఓటేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ౯౦ రోజుల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది

**-దుమ్ముగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య**





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, శాసనసభ్యుడు పొదెం వీరయ్య ప్రజలకు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని ఎన్.లక్ష్మీపురం, కే.లక్ష్మీపురం, పర్ణశాల, చిన్నబండిరేవు, పెదనల్లబెల్లి తదితర గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో పొదెం వీరయ్య మాట్లాడుతూ .. గిరిజనులకు పోడు భూములకు పట్టాలిచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చేలా ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, గొందె బాలయ్య, షేక్ అక్బర్, కుంజా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, పూజారి సూర్యచంద్రరావు, తోటమళ్ళ సుధాకర్, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, నర్సాపురం సర్పంచ్ వర్సా శివరామకృష్ణ, తోటమళ్ళ సంగీతరావు, తెల్లం హరికృష్ణ, కనుబుద్ధి దేవా, లంకా శివ, సోడి చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సుభిక్ష పాలన



- అవినీతి పరులను సాగనంపాలి

- ఎన్నికల ప్రచారంలో చాడ



**పాల్వంచ, నవంబర్ 23 – ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందని, జరగబోయే ఎన్నికల్లో అవినీతి పరులను సాగనంపేందుకు ప్రతీ ఒక్క రూ నడుం బిగించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకటరెడ్డి అన్నారు. గురువారం పాల్వంచ మండల పరిధిలోని కరకగూడెం, గట్టాయిగూడెం, ఒడ్డుగూడెంతో పాటు తదితర గ్రామాల్లో కాంగ్రెస్, సీపీఎం, టీజేఎస్, టీడీపీ, ప్రజాపంథ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన చాడా మాట్లాడుతూ... తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు జరిగిన మేలేమీ లేదన్నారు. కల్వకుంట్ల కుటుంబ పాలన సాగిందని, అందినకాడికి కాజేసీ ఫాం హౌస్‌లలో దాచుకొని ఎన్నికల్లో దోచుకొని, దాచుకున్న డబ్బులను వెదజల్లుతున్నారని, ఓట్లకు నోట్ల ఆశ చూపి ఎన్నికల్లో గెలిపించేందుకు జిత్తులు మారి ప్రయత్నాలు చేసున్నతన్నారని అన్నారు. గత పాలనలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా కొత్తకొత్త హామీలతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ఓటర్లు జాగ్రత్తగా మసలుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజారాజ్యం ఏర్పడుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రవేశపెట్టి అమలు చేయబోతోందని అన్నారు. పేదల కోసం ఆలోచించే పాలకులకు ఎన్నుకుంటే బాగుంటుం దని అన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షాలు బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకికొడవలి గుర్తుపై అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ప్రజలను మభ్యపెట్టే మాయ గాళ్ల డబ్బు సంచులతో తిరుగుతున్నారని, వారి మాటలు నమ్మవద్దని అన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే వారికి ప్రజలు గుర్తుకొస్తారని, ఎన్నికలు అయిపోయిన తర్వాత పత్తా లేకుండా పోతారని అన్నారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామీ హింద్ సంఘాల నాయకులు కూనంనేనికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్, టీడీపీ, టీజేఎస్, ప్రజాపంథా నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

-ప్రత్యేక రాష్ట్రమైన తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్లు చేసింది ఏమి లేదు

-భద్రాచలం ప్రాంతాన్ని ఈ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేయలేకపోయింది

-పొదెం వీరయ్యను గెలిపిస్తేనే భద్రాచలం ప్రాంతం అభివృద్ధి చెందుతుంది

-ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్ర మంత్రి కవాసి లక్మా



**భద్రాచలం ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్ర మంత్రి కవాసి లక్మా పాల్గొని పాత్రికేయులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ సంఘాల చాలా ప్రాముఖ్యమైనదని, ఉద్యమాన్ని ఒక దిశ నిర్దేశంగా ముందుకు నడిపింది ఉద్యోగులేనని, పెద్ద చదువులు చదువుకొని నిరుద్యోగులుగా మిగిలిపోయి కూలీనాలీ చేసుకున్న తెలంగాణ యువతరానికి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ఆనాటి ఉద్యోగ చేసి నడుం బిగించి తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించారని, ఎన్నో ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క నిరుద్యోగికి కూడా న్యాయం జరగలేదని, గ్రూప్ వన్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని, ఇలాంటి అసమర్ధ పాలనకు చరమగీతం పాడాలి అంటే, మరోసారి ఉద్యోగ సంఘాలు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ కెరటాల లాగా ఎగిసి ఈ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కేయాలని ఆయన అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి పుణ్యక్షేత్రమైన భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వం, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను ఎలా ఓట్లు అడుగుతుందని, రామయ్యను విస్మరించిన ఈ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వంకు రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదు, అధికార పార్టీ ఆశ చూపిన పదవులకు డబ్బుకు ఆశపడకుండా నిబద్ధతగా ఉన్న పొదెం వీరయ్యని గెలిపిస్తేనే రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పుణ్యక్షేత్రమైన భద్రాచల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో ఆనాటి బీజేపీ పార్టీ భాయిలాలకు నేను అమ్ముడు పోకుండా నీతిగా ఉండబట్టే, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉన్నానని, భద్రాచలం ప్రజలు పొదెం వీరయ్యని గెలిపించుకుంటే, తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వీరయ్య తప్పనిసరిగా మంత్రి అవుతారని, ఈ నియోజకవర్గ నుంచి ఆయన మంత్రిగా ఉంటే మీ నియోజకవర్గ అద్భుతంగా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ పత్రిక సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, తుమ్మల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, అబ్బినేని శ్రీను, కుంచాల రాజారాం, ఎస్‌కే.అజీమ్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## మతవిద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు : డీఎస్పీ

**కొత్తగూడెం క్రైం, నవంబర్ 23 – ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని డీఎస్పీ రెహమాన్ అన్నారు. పట్టణంలోని బాబుక్యాంప్‌లో ఉన్న



సోషల్ మీడియాలో పోస్టు చేసిన లెటర్

వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ వారికి జిహాద్ పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఒక ప్రకటనలో కోరారు. ఎవరో ఆకతాయిలు ఎనికల సమయంలో ఈ విధంగా మతవిద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఒక లెటర్ తయారు చేసి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని, ఈ విధమైన చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అనానరు. ఈ విషయంపై చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు.






## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం వైభవోపేతంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వామి అమరవాది గోపాలకృష్ణమాచార్యులు కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## దేవరపల్లిలో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దేవరపల్లిలో ఘనంగా జరిగింది. భద్రాచలం నుండి శ్రీరామప్రచార రథం గురువారం అక్కడకు చేరుకుని భక్తుల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి రామభక్తులు నీరాజనం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రావలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తజనం శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.




## పారిశుధ్య పనులలో ఆలసత్వం వహించవద్దు



పినపాక, నవంబర్ 23, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల్లో సిబ్బంది పారిశుధ్య పనులు విధిగా నిర్వహించాలని ఎంపిడి వెంకటేశ్వరరావు ఆదేశించారు. పంచాయతీలలోని పారిశుధ్య పనుల నిర్వహణలో పంచాయతీ కార్మికుల పాత్ర కీలకం అని అన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిణ ప్రతిరోజు విధిగా నిర్వహించాలని ఎంపిడి అన్నారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం, పాతరెడ్డిపాలెం, జగ్గారం, వెంకటరావుపేట గ్రామ పంచాయతీలలో ఆయన గురువారం ఆయన పర్యటించి సిబ్బంది నిర్వహిస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఇ.బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలోని మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు ఉండడంతో రహదారిపై నీరు నిలిచిందని, దానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సమస్య గురించి తెలియజేసినట్టుగా తెలిపారు. వీధుల్లో డ్రైనేజీల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, అదేవిధంగా బ్లీచింగ్ కూడా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జైపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## యాసంగి సాగుకు ఊరవాయ కాలువకు తుమ్మలచెరువు సాగునీరు



అశ్వాపురం,నవంబర్23,ప్రభాతవార్త.

యాసంగి సాగుకు ఊరవాయ కాలువ కిందవున్న సగం భూములకే తుమ్మలచెరువు సాగునీరు విడుదల చేసేందుకు ఆయకట్టు రైతులు తీర్మానం చేశారు.గురువారం మొండికుంటలో జరిగిన తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల సమావేశం జరిగింది.ప్రస్తుత ం చెరువులో 15అడుగుల నీరు వున్నందున ఊరవాయ కాలువ కిందవున్న రెండువేల ఎకరాలకు సాగునీరు విడుదలచేస్తే నీరు సరిపోదని,మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారికి పై భాగానవున్న సుమారు 800ఎకరాల భూములకు మాత్రమే సాగునీరు విడుదల చేసేందుకు రైతులు అంగీకరించారు.ఈ సమావేశంలో తుమ్మలచెరువు ఆయకట్టు కమిటిసభ్యులు రైతులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 23 :

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన గురువారం శివలింగాపురం గ్రామంలో మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. మణుగూరు పీహెచ్‌సీ నందు టీ హబ్ ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలుత హెల్త్ క్యాంపులో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, రాధ, రవి, జయ పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఇద్దరు మృతి





గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ గూడూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఒకే రోజు మృతి చెందిన సంఘటన పట్టణం లోని వారి బంధువులను, మిత్రులను విషాదానికి గురిచేసింది. పట్ట ణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కోతి వెంకటనారాయణ, గూడూరులో స్వీట్‌షాప్ నిర్వాహకుడు నామని కోటేశ్వర్‌లు అనారోగ్యంతో బాధపడుతూ ఒకరు వరంగల్‌లో మరొకరు హైదరాబాద్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. వారి మృతి పట్ల పలువురు తమ సంతాపం వ్యక్తం చేసారు.

## ఆన్‌లైన్ గేమ్‌కు బానిసై యువకుడు మృతి



నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్ ద్వారా డబ్బులు పోగొట్టుకొని ఓ విద్యార్థి ఉరివేసుకొని మృతిచెందిన సంఘటన పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. పట్టణంలోని మాదన్నపేట రోడ్డుకు చెందిన మిట్టపెల్లి ప్రశాంత్(17) లక్నెపెల్లిలోని బాలాజీ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. గత కొంత కాలంగా ప్రశాంత్ ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటు పడి వివిధ యాప్‌ల నుండి డబ్బులు లోన్ తీసుకున్నాడు. లోన్ యాప్ నిర్వాహకుల ఒత్తిడి తీవ్రం కావడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ప్రశాంత్ ఇంట్లో ఉరివేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలి

మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు మంగీలాల్




మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 23 :

ఈ నెల 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఓటింగ్‌లో పాల్గొనేందుకు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనంతో కూడిన సెలవు వర్తింపజేయాలని మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏ.మంగీలాల్ అన్నారు. ఆయన గురువారం కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికులకు వేతనంతో కూడిన సెలవు అమలు చేస్తూ ఆదేశాలు ఇచ్చిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు అదేవిధంగా సెలవు అమలు చేయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గురుమూర్తి, నాగేశ్వరరావు, శ్రీను, బైసన్, గోపి, నాగరాజు, శంకర్, నర్సయ్య, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హార్వెస్టర్ ప్రమాదంలో రైతు మృతి



నడికూడ,ప్రభాతవార్త:

హార్వెస్టర్ ప్రమాదంలో ఆకుల సదయ్య అనే రైతు వయస్సు 54 మృతి చెందిన ఘటన నడికూడ మండలం దర్శారం గ్రామంలో జరిగింది.గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామపంచాయతీ సమీపంలో ఆగి ఉన్న హార్వెస్టర్ వాహనం వద్దకు ఆకుల సదయ్య వెళ్ళి మా పొలం కూడా కోయాలని డ్రైవర్‌తో మాట్లాడిన తర్వాత హార్వెస్టర్ డ్రైవర్ హార్వెస్టర్ ముందు భాగం కట్టర్‌ను లేపడంతో అక్కడే ఉన్న సదయ్యకు బలంగా తగిలింది.పక్కటెముకలకు బలంగా తాకడంతో తీవ్రంగా గాయపడ్డ సదయ్యను వరంగల్ ఎంజిఎం హస్పటల్‌కు తరలించగా మార్గ మధ్యలోనే మరణించినట్లు డాక్టర్‌లు నిర్ధారించారు.హార్వెస్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే చనిపోయాడని చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సదయ్య కుటుంబ సభ్యులు ఆకుల మహేందర్ పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాళేశ్వరంలో భగవన్నామ సంకీర్తన కార్యక్రమం

కాటారం (కాళేశ్వరం), నవంబర్ 23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రతా పమారుతీ భజన మండలి వారిచే భగవన్నామ సంకీర్తనలను సాయంత్రం 7:30నుండి ఉదయం 10:30వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తీకమాసం ఏకాదశి పవిత్రమైన పర్వదినం రోజున భక్తులు ఉపవాస దీక్షలతో, అల్పాహారాలతో భక్తి పారవశ్యంతో ఉంటారని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలని తెలిపారు.

## మిర్చి తోట ధ్వంసం

ఏటూర్‌నాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన ఓ మర్చి రైతు తోటను గుర్తు తెలియని వ్యక్తులు మండలు విరిచి తోట మొత్తం ధ్వంసం చేసిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది.ఆటిక సతీష్ అనే రైతు సాగు చేసుకుంటున్న మిర్చి తోటను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంస చేశార ని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి నింధితులను శిక్షించి తనకు పంట నష్టం ఇప్పించి న్యాయం చేయాలని బాధితుడు తెలిపాడు.



## 25న ఆలయంలో శనిత్రయోదశి ప్రత్యేక పూజలు

గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పుట్టకోట బజారులోని శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయంలో 25న శనివారం శనిత్రయోదశి ప్రత్యేక పూజలు నిర్వహించబడునని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు.

ప్రతినెల త్రయోదశి శనివారం రావడం అరుదుగా వస్తుందని, శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయలంఓ ప్రతిష్ఠించి ఉన్న నవగ్రహమండపంలోని శనీశ్వరస్వామికి భక్తులచే తైలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడునని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శనీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించుకోగలరని ఆయన కోరారు.

## గుండెపోటుతో ప్రజాపక్షం రిపోర్టర్ మృతి



రాయపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త

రాయపర్తి మండల సీనియర్ జర్నలిస్ట్ ప్రజాపక్షం రిపోర్టర్ వలబోజు రవీందర్(51) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు.మృతినికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## జైవీర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన తల్లి, భార్య

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:



నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని గెలిపించాలని కుందూరు జైవీర్‌రెడ్డి తల్లి కుందూరి సుమతి, భార్య అనుశ్రీలు గురువారం హాలియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, చింతల చంద్రారెడ్డి, చింతల దీప్తి, గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, అన్నెపాక శ్రీను, వెంపటి శ్రీనివాస్, పోదిల కృష్ణ, జూపల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, చల్లా మట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, మురళి, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, పాంపాటి శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన హాలియా మున్సిపాలిటీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:



హాలియా మున్సిపాలిటీ పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ షకీల్‌బాబా గురువారం బీఅర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ సీఎల్పీ నేతకుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా జానారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యాక్షులు మజహార్ మొయినుద్దీన్, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, గోపిశెట్టి సైదులు, షేక్ అన్వరుద్దీన్, దుబ్బా అనిల్, ఎడ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్కపై దాడి హేయమైన చర్య : కెవీపీఎస్

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:



కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత నిర్యోగ యువతీ శిరీష(బర్రెలక్క)పై జరిగిన దాడి హేయమైన చర్య అని కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా స్వామ్య దేశంలో వయోజనురాలైన నిరు ద్యోగ దళిత యువతీ స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని, అభ్యర్థి కుటుంబ సభ్యులపై బౌతిక దాడుల ద్వా రా భయభ్రాంతులకు గురి చేసి దళిత యువతిని పోటీలో లేకుండా చేయాలని ప్రయత్నించడం శోచనీయ మన్నారు. నిరు ద్యోగ యువతీకి ప్రజల్లో వస్తున్న అదరణను చూసి బౌతిక దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులకు పాల్పడిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

చౌటుప్పల్, నవంబర్ 23 ప్రభాతవార్త



అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని సామాజిక వేత్త సుదీర్ బిక్కుమల్ల, అత్తిలి వినయ్‌కుమార్, నవీన్, వినోద్‌లు అన్నారు. సివియర్ డిజబులిటి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కత్తుల బాలక్రిష్ణ అధ్యక్షతన 25 మంది వికలాంగులకు రూ.2 వేల విలువచేసే నిత్యావసర సరుకులను కండరాల క్షిణత, వెన్నుముఖ బాదితులు, తీవ్రమైన వైకల్యం కలిగిన వికలాంగులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. చిన్నకొండూరుకు చెందిన నెల్ల పారిజాత ఉపాది కోసం రూ.7 వేల విలువచేసే కుట్టు మిషన్ అందించారు. ఈ కార ్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రణయ్, వినోద్, దీపు తదితరులున్నారు.

## దళిత బహుజనుల అభ్యున్నతి కెసిఆర్‌తోనే సాధ్యం..

– పెండెం ధనుంజయ్ నేత

మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త

దళిత బహుజనుల అభు ్యన్నతి కేవలం కెసిఆర్‌తోనే సాధ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భీమగాని మహేష్‌గౌడ్,పెండెం ధనుంజయ్‌నేత అన్నారు. గురువారం వారు మండలంలోని అనేక గ్రామాల్లో దళిత బహుజనుల కుటుంబాలను కలిసి మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్ ్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దళితబంధు, బిసిబంధు, కళ్యాణలక్ష్మి, చేనేతబంధు, చేనేత మిత్రతోపాటు పారిశ్రామిక రంగంలో రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి రాష్ట్రంలో దళిత బహుజననాయకులను రాజకీయంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా అనేక అడ్డ ంకులను సృష్టించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దళిత బహుజనులకు సామాజికన్యాయం జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో బిఎస్పీ పార్టీనుంచి బిఆర్ఎస్‌లో చేరిన పి.హారీష్,పి.సురేష్,ఈరవూరి జనార్ధన్,తీగల రమేష్,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా పని చేయాలి

చండూరు,23నవంబర్,(ప్రభాతవార్త:



రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్లు ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. గురువారం చండూరులో జరిగిన బూత్ ఇన్చార్జులు , గ్రామశాఖ అధ్యక్షులు , ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, అందుకోసం కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ టియు జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడినడ, ఎత్తపు మధుసూదర్‌రావు, బిఎస్ రెడ్డి, పెండ్యాల గీత, నల్ల లింగయ్య, నందికొండ నర్సిరెడ్డి, చొప్పరి వెంకన్న, మాధగోని వెంకటేశం, జక్కల రవీందర్, బొమ్మరబోయిన వెంకటేశం, ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు,పాండు ,దాసరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్

మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎని ్నకల్లో భాగంగా మర్రిగూడ మండలంలోని సరంపేట, లెంకలపల్లి ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజుగౌడ్, జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు వరకాల వెంకటేష్, సంగెపు గిరి నేత, నర్సి యాదవ్, నక్క రవి, సీనియర్ నాయకులతో కలిసి గురువార ం సరంపేటలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా రాజుగౌడ్ ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతి ఒక్కరు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన వేడుకున్నారు.



## వట్టిపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త



మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామం నుండి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ జిల్లా మహిళా నాయకురాలు మెండు దీపికారెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లి మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో సుమారు 50 మందికి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆమె తెలిపారు. ఈ నెల 22న క్యాంపు కార్యాలయంలో మరో 60 మందికి పైగా పార్టీలో చేర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జడ్పీటీసి ఏవిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పానగంటి వెంకన్నగౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిక

– సిపిఐ పార్టీకి రాజీనామా

– గులాబి కండువా కప్పి ఆహ్వానించిన కూసుకుంట్ల

మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త

మండలపరిధిలోని దుబ్బకాల్వ గ్రామ ఉపసర్పంచ్ కొండ వెంకన్న,వార్డు సభ్యులు జహీరా,ఫాతిమా,లతీఫ్,కోఆప్షన్ సభ్యులు దోటి రాధిక రవి,కొండ నరేష్ సిపిఐ పార్టీకి రాజీనామా చేశారు.గురువారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వీరికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగాఉపసర ్పంచ్ కొండ వెంకన్న మాట్లాడుతూ అభివృద్ధికి ఆకరి ్షతులై బిఆర్ఎస్ పార్టీలోకి వచా ్చమన్నారు.మునుగోడు మరింత అభివృద్ధిపథంలో ముందుకు సాగాలంటే కారు గుర్తుపై ఓటువేసి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార ్య క్రమంలో మునుగోడు ఎంపిపి కర్నాటి స్వామియాదవ్,దుబ్బాక సర ్పంచ్ సాదు భిక్షం,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## అద్దంను తలపించే విధంగా కాల్వపెల్లిలో పనులు

**-రోడ్ల వెంబడి చెత్తా చెదారం తొలగింపు,**

**దోమల మందు పిచికారి**

**-కాల్వపెల్లిలో ముమ్మరంగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు**



మేడారం, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన కాల్వపెల్లిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు సాగుతున్నాయి. చాలా కాలంగా కాల్వపెల్లిలో నెలకొన్న సమస్యలను అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేకపోలేదు. దోమల బెడద, మురికి నీరు నిల్వ చేరడం దుర్వాసన వెదజల్లడం, చెత్తా చెదారం వంటి పనులతో ప్రజలు ఇబ్బందులు పడేది. ఈ మధ్య కాలంలో గ్రామపంచాయతీ అధికారులు కాల్వపెల్లిపై దృష్టి పెట్టారు. పంచాయతీ కార్యదర్శి రవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కూలీలు 10 రోజుల కాలంగా పనులు చేపట్టారు. గ్రామంలోని వీధి రోడ్ల వెంబడి చెత్తాచెదారం తొలగింపు, ట్రాక్టర్లతో రోడ్లకు ఇరువైపుల గల పిచ్చిచెట్లను తొలగిస్తున్నారు. అంతేకాకుండా రోడ్ల కింద వైపు గల మట్టిని కూడా చదును చేస్తున్నారు. ఎంపీవో శ్రీధర్‌రావు ఈ పనులను పరిశీలిస్తున్నారు. గ్రామం బాగోగులను ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకుని చేపట్టిన పనుల నివేదికను ఎప్పటికప్పుడు మండల కేంద్రంలోకి ఎంపీడీవో, జిల్లా కలెక్టర్ దృష్టికి నివేదిక రూపంలో తీసుకెళ్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో గల రోడ్లు కళకళలాడుతున్నాయి. దీంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తాము చేపట్టిన పనులే దోహదపడతాయని పంచాయతీ కార్యదర్శి, ఎంపీవో తెలిపారు. కాల్వపెల్లి గ్రామం ఒక అద్దం వలెనే మెరిసిపోయే విధంగా పనులు చేపట్టామని తెలిపారు.

## పదేండ్ల తెలంగాణ పాలనపై సదస్సు

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

పదేండ్ల తెలంగాణ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు, సమస్యలు, పరిష్కారాలు అనే అంశంపై ఈనెల 25న మధ్యాహ్నం ఏటూరునాగారంలో జరుగు సదస్సుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయా లని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర సమన్వయకర్త సాయిని నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, విశిష్ట అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణలు హాజరై సందేశాన్ని ఇస్తారని ఆయన తెలిపారు. యువత బలిదానాలతో, సబ్బండ వర్గాల ప్రజల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన జరగపోగా, రైతులను నిర్లక్ష్యం చేయడం వల్ల రైతుల బలిదానాలతో పాటు నిరుద్యోగుల బలిదానాలు కొనసాగుతున్నాయని, నిధులన్నీ నీళ్ళ పాలు చేసి నిరుద్యోగులను చెరపట్టిన పాలన తదితర ఎన్నో సమస్యలపై ప్రొఫెసర్లు, ఉద్యమకారుల సందేశాలు ఇచ్చి దిశా నిర్దేశం చేసే ఈ సదస్సుకు ఉద్యమకారులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ప్రజలు తప్పక హాజరై విజయవంతం చేయవలెనని విజ్ఞప్తి చేశారు.

## ప్రచారంలో బతుకమ్మల సందడి

*గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త*

ఎన్నికల ప్రచారంలో బతుకమ్మలు, బోనాల ప్రదర్శనల సందడి కూడా జోరుగా కనిపిస్తున్నది. కోలాటాలు, డప్పు నృత్యాల ద్వారా కూడా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు మండలంలోని గ్రామాల్లో ప్రచారం కోసం తిరుగుతున్నప్పుడు ఆ గ్రామాల్లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు ఈ ఏర్పాట్లు చేయడంలో పోటీ పడుతున్నారు. తమ అభ్యర్థులను ఆకట్టుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. తెలంగాణ ప్రాంత వాసులు అత్యంత ప్రీతిపాత్రంగా జరుపుకునే బతుకమ్మ పండుగ, బోనాల పండుగ వేడుకల సందడిని ఆవిష్కృతం చేస్తున్నారు. బోనాలను తయారు చేయించి, తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్పించి అభ్యర్థులకు తమ తమ గ్రామాల్లో ఆయా పార్టీల శ్రేణులు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. కోలాటాలు, డప్పు నృత్యాలతో సందడి చేస్తూ ర్యాలీలు కొనసాగిస్తున్నారు. అభ్యర్థులు ప్రచారం ప్రారంభించింది మొదలు రాత్రి ముగింపు వరకు కూడా ఆయా గ్రామాల్లో ఈ సందడి కనిపిస్తూనే ఉంది. మొత్తానికి ఈ ఎన్నికల ప్రచారంలో బతుకమ్మలు, బోనాల పాత్ర ప్రాధాన్యత సంతరించుకుంటోంది.

## రాబోవు ఎలక్షన్లకు సరైన ప్రణాళిక రూపొందించాలి - మీనన్

*నార్కట్‌పల్లి,నవంబర్ 23 ప్రభాతవార్త*



సమస్యాత్మక ప్రాంతాలలో ఎన్నికలు సజావుగా జరిగేందుకుగాను సరైన ప్రణాళిక రూపొందించాలని ఎన్నికల అబ్జర్వర్ యుపి.క్యాడర్ ఐపిఎస్ అధికారి అడిషనల్ డిజి విజయ్ సింగ్ మీనన్ సూచించారు.ఈ నెల 30న జరుగనున్న తెలంగాణ సాధారణ ఎన్నికల నేపధ్యంలో గురువారం మండలంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా గుర్తించిన బ్రాహ్మణ వెల్లెంల, కొత్తగూడెం గ్రామాలలో ఆయన స్థానిక సిఐ టి.మహేష్ మరియు ఎస్సై డి.సైదాబాబులతో కలిసి ఆయా గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలను కలిసి గ్రామంలోని సమస్యలను, ఇదివరకు జరిగిన ఘటనలను గురించి అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సమయంలో ఎటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా ఉండే విధంగా సరైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.

## హుండీ ఆదాయం 32 లక్షలు

*నార్కట్‌పల్లి,నవంబర్ 23 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో గత 58 రోజులలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించి కానుకల హుండీలను గురువారం గట్టుపైన స్వామి వారి మహామండపంలో అనంతరం గట్టు క్రింత అమ్మవారి దేవాలయంలో లెక్కించారు.గట్టుపైన ఆలయంలో హుండీల ఆదాయం రూ.29,73,428/- రాగా, గట్టు క్రింద అమ్మవారి ఆలయంలో హుండీల ఆదాయం రూ.3,04,350/-లు మొత్తం రూ.32,77,778/-లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమాన్ని జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ కే.మహేంద్రకుమార్, నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్.వెంకటలక్ష్మిలు పరిశీలించగా కార్యక్రమంలో నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, ఐడిబిఐ చెర్వుగట్టు బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఖోఖో పోటీలకు జట్టు ఎంపిక

*నార్కట్‌పల్లి,నవంబర్ 23 ప్రభాతవార్త*



విశ్వవిద్యాలయాల సౌత్ జోన్ ఖోఖో పోటీలకు ఎంజియు మహిళా జట్టు ఎంపికయ్యింది.డిసెంబరు చివరి వారంలో తమిళనాడు రాష్ట్రం కేంద్రీయ విశ్వవిద్యాలయం వేదికగా జరుగనున్న దక్షిణ భారత విశ్వవిద్యాలయాల మహిళా ఖోఖో పోటీలకు ఎంజియు కు ప్రాతినిధ్యం వహించనున్న జట్టును ఎంజియు అధ్యాపకులు రమావత్ మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి, వివిధ కళాశాలల పీడీల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నేడు తులసీ దామోదర కల్యాణం

ద్వాదశి సందర్భంగా అన్నదానం

*కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త*

కార్తీక శుద్ధ ద్వాదశి చిలుక ద్వాదశి సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో శ్రీ తులసీ దామోదర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.




## ఘనంగా సత్యసాయిబాబ జయంతి వేడుక




*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:*

భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబ జయంతి వేడుకలను గురువారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోనేటిబజార్‌లో గల సత్యసాయి కల్యాణ మండపం వద్ద సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సా ్వమివారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి పూజా



కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఓంకారము, సుప్రభాతం, నగర సంకీర్తన, జ్యోతిప్రజ్వలన, అనంతరం సామూహిక సత్యసాయి వ్రతాలను నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం దీపాలంకరణ, భజన, స్వామివారి ఊలయ సేవ, మంగళహారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపారు. మధ్యాహ్నం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## దమ్మపేట సత్యసాయిబాబ 98వ జయంతి



*దమ్మపేట, నవంబర్ 23 ప్రభాతవార్త:*

భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబ 98వ జయంతి వేడుకలను మండల కేంద్రం దమ్మపేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో గల సత్యసాయిబాబ భజన మందిరంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామివ్రతాలను భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం మందిరంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి భజన మందిర నిర్వాహకులు పసుమర్తి వీరేశ్వరరావు-జయప్రద దంపతులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని గత 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రత్యేక భజన కార్యక్రమాలు, మహిళ భక్తులకు లాటరీ ద్వారా చీరలు పంపిణీ నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, మాడా శ్రీనివాసరావు, వైకుంఠరావు, దాసరోజు రామబ్రహ్మం, పసుమర్తి జగన్నాదరావు, శ్రీధర్, మహిళ భక్తులు పసుమర్తి జయప్రద, జ్యోతి, గౌరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాను మరోసారి ఆశీర్వదించి గెలిపించండి

## .... బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల



*నాంపల్లి,23నవంబర్,ప్రభాతవార్త:*

పూటకోపార్టీ మార్చే బిజెపి , కాంగ్రెస్ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నాంపల్లి మండలంలోని నర్సింహహులుగూడెం, రాందాస్తండా, పెద్దాపురం , తిరుమలగిరి, మల్లపు రాజుపల్లి , తుంగపాడు, టిపి గౌరారం , లింగోటం, వడ్డేపల్లి , చిట్టెంపాడు దామర, నేరళ్ల పల్లి తదితర గ్రామాలలో గురువారం ఆయన పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందినవారు బిఆర్ఎస్లో చేరుతున్నారని అన్నారు. మండలంలోని దేవత్పల్లి గ్రామానికి చెందిన పలవురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా,వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఉన్న ఉత్సాహం చూస్తుంటే మూడోసారి తాను భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి చేరాయని, నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా సంక్షేమ పథకాల లబ్దిదారులే అన్నారు. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను , మరోసారి గెలిచి చేసే అభివృద్ధి పనులను వివరించారు.గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకనే ప్రజల బాగుకోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారి మూడోసారి కెసిఆర్ను ముఖ్యమంత్రిని చేయడం కోసం ప్రజలు ఉత్సాహం తో ఉన్నారన్నారు. ఉచిత కరెంటు, తాగునీరు. కళ్యాణలక్ష్మి, రెవెన్యూ డివిజన్, కుల వృత్తులకు తోడ్పాటు , బిసి బందు,దళితబంధు, తదితర అనేక పథకాలు ప్రజలందరికీ అందజేయడం జరిగిందని ప్రభాకర్రెడ్డి తెలిపారు. పని చేసిన ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారని, మునుగోడులో తన గెలుపు ఖాయం అన్నారు.పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయడం కోసం కారుగుర్తుకు ఓటు వేసి తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు ,ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి ,మండల నాయకులు పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రశాంతతకు అందరూ సహకరించాలి

## ఎస్సై పుష్పాల రామారావు



*కారేపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త :*

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా అన్ని రాజకీయ పార్టీలు స్థానిక ప్రజలు సహకరించాలని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు కోరారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం ఆయన ప్రజలను కలుసుకొని, ఎన్నికలపై అవగాహన కల్పించారు. మాణిక్యారం గుడితండాలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఏ రాజకీయ నాయకులు కానీ కార్యకర్తలు కానీ ఎలాంటి గొడవలు పెట్టుకోవద్దని, డబ్బు, మందు, లాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎవరికి నచ్చిన వారికి వారు ఓటు వేసుకోవాలని, అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే మాణిక్యారంలో 15 మందిపై బైండోవర్ కేసులు చేయడం జరిగిందని, వారు ఎవరైనా గొడవలు సృష్టిసై, ఆ వ్యక్తి లక్ష రూపాయలు కట్టాల్సిందేనన్నారు.ఎలక్షన్ కేసులు ఎలా ఉంటాయంటే, ఇప్పుడు ఎవరినైతే బైండోవర్ చేశారో, అలాంటి వ్యక్తుల జీవితాంతం ఈ కేసులు వెంటాడుతూనే ఉంటాయని, తాను వచ్చే ఎలక్షన్ల కు అప్పుడు ఇక్కడ లేకపోయినా, వారి పేరు రికార్డుల్లో ఉంటుందని, అప్పుడు విధులు నిర్వహించు ఎస్ఐ, ఇప్పుడు బైండోవర్ అయిన వారందరిని పిలిపించి, కేసులు జరగకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చదువుకునే యువకులు ఎలాంటి గొడవలకు పోవద్దని, ఒకసారి పోలీసు కేసు నమోదు అయితే, వారికి జీవితాంతం ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగం రాదనే సంగతి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఎలాంటి గొడవలకు పోకుండా అదుపాజ్ఞలలో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా రంగారావు, గ్రామస్తులు పోతర్ల నాగయ్య, భూక్యా కృష్ణ, ప్రసాదు, రాంబాబు, రాజేష్, హరిలాల్, హర్దు, మస్తాన్, చినేష్, నూనావత్ గన్. పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు ఖాయం : కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి

*నాంపల్లి,23నవంబర్,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏక కాలంలో 2లక్షల రుణమాఫి,యువతకు ఉద్యోగాలతో పాటు ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితండా అమలు చేస్తుందని మునుగోడు మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి అన్నారు.గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఫకీర్పురం, సుంకిశాల, బిటిపురం, ముష్టిపల్లి, రాజ్యతండా, దేవత్పల్లి , రేఖ్యతండా తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాలలో ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజగోపాల్రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చెయ్యిగుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.మునుగోడు నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాలతో యువతకు ,రైతులకు , మహిళలకు అన్ని వర్గాలవారికి న్యాయం జరుగుతుందని అన్నారు రైతులకు ఏకకాలంలో రుణమాఫి, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 5వందలకే గ్యాస్సిలిండర్,ఇందిరమ్మఇండ్లు, తదితర పథకాలు అమలు చేయడం జరగుతుందని తెలిపారు.ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్దేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పునన కైలాస్ నేత, జడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్ము భిక్షం,పూల వెంకటయ్య, రఘుపతిరెడ్డి, శీలం జగన్మోహన్రెడ్డి, గజ్జల శివారెడ్డి, వైస్ ఎంపిపి పానుగంటి రజనీ వెంకన్న గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిపని అంజాచారి, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ యాదవ్, నారోజు సైదాచారి, బొల్లంపల్లి విష్ణువర్ధన్రెడ్డి.రాజవర్ధన్రెడ్డి, కత్తి రవీందర్రెడ్డి,పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు , ఎంపిటిసిలు,బుజ్జి చందులాల్, చంద్రమౌళి, రాగిపని ధనుంజయ చారి, గుండాల అంజయ్య, దీప్లా నాయక్,నీల రవి, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్కపై భౌతిక దాడి హేయమైన చర్య

## ...బోయిని చంద్రమౌళి

*దేవరకొండ,23నవంబర్,ప్రభాతవార్త:*



కొల్లాపూర్ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత నిరుద్యోగ యువతి శిరీషపై జరిగిన దాడిని మాల మహానాడు తీవ్రంగా ఖడిస్తుందని దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమౌళి అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజాస్వామ్య దేశంలో దళిత యువతి స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని,అభ్యర్థి కుటుంబ సభ్యులపై భౌతిక దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం శోచనీయమన్నారు. యువతిని పోటీలో లేకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.యువతికి వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక దాడులు చేస్తున్నారని , దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పోలీసులు , ఉన్నతాధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని , వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని అన్నారు. దాడిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని మాలమహానాడు కోరుతుందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో దాడులు చేయించినవారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

*పెద్దవూర, నవంబర్ 23 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఐ అజ్మీరా రమేష్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని జరుగుతున్న నేరాలు తల్లిదండ్రులు పాటించాల్సిన నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలైన మద్యం, గంజాయి, గుడుంబా వంతి మత్తు పదార్థాల వల్ల మనిషి వాటికి బానిసై తను ఏం చేస్తున్నాడో తెలియక నేరాలు చేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కావున విద్యార్థులైన మీరు మీ తల్లిదం డ్రులని, మీ అన్నలని , యువకులను వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థులే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు తరి రాము, ఉపాధ్యాయులు రామోహన్, శైలజ, రమాదేవి, కృష్ణయ్య, శంకర్, నాగరాజు, చంద్రమణి, రాజ్యలక్ష్మి, సరోజిని, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు నిరుపేదలకు వరం



**గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**

కాంగ్రెస్పార్టీ ప్రజల ముందుంచిన ఆరు గ్యారంటీ పథకాలు నిరుపేదలకు వరంగా పరిణమించనున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఈ పథకాలను అమలు చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్రెడ్డిలు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇళ్లల్లో, పంట చేలల్లో ఓటర్లను కలిసి ఆరు గ్యారంటీ స్కీముల గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. మానుకోట కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్ను ఆదరించి గెలిపించాలని కోరారు. రైతు భరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు, మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు, చేయూత ద్వారా వృద్దులు, వికాలం గులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అదే విధంగా గృహజ్యోతి, యువ వికాసం పథకాలతో ప్రజలు, విద్యార్థులు, లబ్ది పొందుతారని అన్నారు.

# యథా ఎఈ.. తదా డిఈ...

**- డాల్డాకి, నెయ్యికి ఉన్నంత తేడా.. పనుల్లో వ్యత్యాసం...**
**- ఎఈ నిధుల దుర్వినియోగంపై ఎఈ వేతనం నుంచి కట్ చేయండి...**
**- డిఈకు కలెక్టర్ ఆదేశం...- మన ఊరు - మన బడి పనులపై కలెక్టర్ ఆగ్రహం**




*తల్లాడ, నవంబర్ 23, ప్రభాతవార్త*

తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించిన మన ఊరు – మన బడి పనుల తీరుపై కలెక్టర్ విపి. గౌతమ్ సంబంధిత ఎఈ గంగా ప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 500లు ఖర్చు పెట్టి రూ. 1000లు డ్రా చేసుకోవడం చూస్తున్నావా.. నాణ్యమైన రంగులు వేయమని ఆదేశిస్తే, నాణ్యత లేని రంగులతో పాటు పిల్లల సంక్షేమం కోసం ఏర్పాటు హ్యాండ్ వాష్‌కు, మరుగుదొడ్లకు పాత డోర్లు అమర్చడంతో పాటు ఎలక్ట్రీషియన్ పనులు అస్తవ్యస్తంగా ఉండటంతో కలెక్టర్ ఎఈపై ప్రశ్నల వర్షం కురిపించగా ఎఈ సమాధానం చెప్పబోతుండగా డాల్డాకు, నెయ్యికి ఉన్నంత తేడా నువ్వు చెప్పే మాటల్లో ఉందని విస్మయం వ్యక్తం చేశారు. హ్యాండ్ వాష్‌కు నాణ్యమైన నల్లాలు అమర్చకపోవడంతో ఆ నీరు టైల్స్‌లోకి వెళుతుండగా ఇదేనా నీ పని తీరు అని ప్రశ్నించారు. హ్యాండ్ వాష్‌కు సంబంధించి పైప్‌లైన్ కూడా సక్రమంగా లేకపోవడంతో నీరు బయటకు వెళ్ళే పరిస్థితి లేదని, గోడలకు పెయింట్స్ కూడా నిర్దేశించిన



వాటిని వేయకుండా తక్కువ ఖర్చుతో ఏషియన్ పెయింట్స్‌ను వాడటాన్ని కలెక్టర్ మరీ డబ్బాలో ఉన్నదాని గమనించి వాసన చూసి ఈ పెయింట్‌లో మట్టి ఎక్కువగా ఉంటుందని, ఎంతో కాలం పనిచేయదని యథా ఎఈ.. తదా డిఈ.. అన్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. అలాగే మరుగుదొడ్లకు కొత్త డోర్లు అమర్చకుండా పాత డోర్లు ఏర్పాటు చేయడంతో కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేస్తూ డీఈను ఎఈ వేతనంలో కట్ చేసి మరమ్మత్తులు చేయించమని ఆదేశించారు. పాఠశాలలో పిల్లల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు బాలురు బాలికలు అని నేమ్ బోర్డులు లేకుండా ఉండటాన్ని తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో డిఈ వైకుంఠాచారి, ఎంఈఓ ఎన్. దామోదర్ ప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం పారుపల్లి ప్రసూన, తల్లాడ ఈఓ వై. సువర్ణ ఉమ, ఆర్ఐ భాస్కర్, బిఎల్వో సీహెచ్. యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్లకు తనిఖీ చేసిన కలెక్టర్

*తల్లాడ, నవంబర్ 23, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ గురువారం పినపాక, నరసింహారావుపేట, తల్లాడ పోలింగ్ స్టేషన్లకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారావుపేటలో, తల్లాడలో ఏమైనా సమస్యలున్నాయి అని బిఎల్వోలు వై. సువర్ణ ఉమ, సీహెచ్. యాకయ్య, తమ్మినేని పవన్‌లను ప్రశ్నించారు. అయితే కలెక్టర్ క్షుణ్ణంగా పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తల్లాడ ఈఓ సువర్ణ ఉమ ఎన్నికల విధుల నుండి తనను సడలించమని కోరారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం తల్లిదండ్రులను చైతన్యపరచండి....

విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్....



స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో తరగతి గదులలోకి జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ వెళ్ళి ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు గౌరవం కల్పించాల్సి న బాధ్యత ప్రధానంగా విద్యార్ధులపై ఉందని, ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులతో ఓటు వేయటం కోసం ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తల్లిదండ్రులను చైతన్యపరచాల్సి న బాధ్యత మీపై ఉందని కలెక్టర్ విద్యార్థులతో



మాట్లాడగా వారు దానికి స్పందించి, ఎన్నికల కోడ్ నాటి నుంచే తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని సమాధానం రావడంతో కలెక్టర్ పిల్లల్ని అక్కడి ఉపాధ్యాయులతో శభాష్ అంటూ కొనియాడారు. ఇటీవలనే హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన పారుపల్లి ప్రసూన కలెక్టర్ వెంట ఈ సందర్భంగా పాల్గొన్నారు.

# దేవతల దయ కోసం అభ్యర్థుల దండాలు



**గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు వారి అనుచరులు ఓటరు దేవుళ్లనే కాదు వరాలిచ్చే దేవతలను కూడా ప్రసన్నం చేసుకునేందుకు యాతన పడుతున్నారు. ఊరూరా దేవుళ్ల దయకోసం ప్రార్థిస్తున్నారు. ప్రచారం కోసం ఏ గ్రామానికి వెళ్లినా ఆ గ్రామంలో ఉండే బొడ్రాయిల వద్ద కొబ్బరి కాయలు కొట్టి దండం పెట్టుకుంటున్నారు. అదే విధంగా గ్రామాల్లో ఏ దేవతల ఆలయాలు ఉన్నా వెళ్లి దేవతలను దర్శించుకొని మొక్కుకుంటున్నారు. బొడ్రాయి ఉండని ఊరు...దేవుని గుడి లేని గ్రామం ఉండదన్న విషయం మనకందరికి తెలిసిందే. అభ్యర్థులు ఎవరి గెలుపు కోసం వారు తమ ప్రచారాలను ముమ్మరం చేసి గ్రామగ్రామన తిరుగుతున్నారు. అభ్యర్థులు రానప్పుడు వారి పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, ముఖ్య కార్యకర్తలు ప్రచారాల్లో మునిగి తేలుతున్నారు. ఈ క్రమంలో గ్రామాలు, తండాల్లోని బొడ్రాయిల వద్ద, దేవాలయాల వద్ద తమ వాహనాలను ఆపుకొని మరీ కిందకు దిగి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేస్తున్నారు.




## పుస్తకాల పంపిణి



**గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**

ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి కుమారుడి పుట్టినరోజు నాడు తోటి ఉపాధ్యాయుడు పాఠశాల పిల్లలకు పుస్తకాలను కానుకగా పంపిణి చేసాడు. ఈ సంఘటన మండలంలోని పాటి మీదితండా పాఠశాలలో జరిగింది. ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు గోపినాథ్ గురువారం తన కుమారుడి పుట్టినరోజు వేడుక జరుపుకు న్నాడు. ఈ సందర్భంగా అతని మిత్రుడైన తాళ్లపాటితండా పాఠశాల ఉపాధ్యాయుడు, అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సోమ రవి గురువారం గోపినాథ్ పని చేసే పాఠశాల విద్యార్థులకు ఇవ్వాలంటూ 'లిటిల్ మాస్టర్' పుస్తకాలను అంద´జేసి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. వాటిని గోపినాథ్ అదే రోజు పిల్లలకు పంపిణి చేసారు.

## గూడూరులో ఓటరు అవగాహన ర్యాలీ



**గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**

స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం గూడూరులో సెర్ఫ్, డిఆర్‌డిఎల సంయుక్త ఆధ్వర్యంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపిడిఓ రోజారాణి ప్రారంభించగా మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. ఓటరు చైతన్యానికి సంబంధించి బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హోర్డింగ్‌ల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటర్ల అవగాహన కొరకు పలు నినాదాలతో ఉన్న ప్లకార్డులను ర్యాలీలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రవీందర్‌తో పాటు సిసిలు, విఓఎలు, గ్రామైక్యసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన చెల్లం వల్లమ్మ బుధవారం రాత్రి మృతి చెందారు. ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ ద్వారా విషయాన్ని తెలుసుకున్న మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భాదిత కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని దహన సంస్కారాల నిమిత్తం అ ందజేశారు. కష్టకాలంలో ఉన్నటువంటి కార్యకర్తలను ఆదుకోవడంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముందుంటారని గ్రామసు ్తలు పేర్కొంటూ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి రజాక్, ఎంజాల యాదగిరి, కొట్టం కొండయ్య, వెంకటాచారి, చెల్లం నరసింహ, జిల్లా శివ, చెల్లం పవన్, చెల్లం శివ, జిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల ఆర్థిక పరిపుష్టికి కెసిఆర్ కృషి



...గుండబోయిన ఆయోధ్యయాదవ్

చండూరు,23నవంబర్,ప్రభాతవార్త: రాష్ట్రంలో గొల్ల కురుమల ఆర్థికంగా , రాజకీయంగా ఎదగడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతగానో తోడ్పాటునందించారని అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు గుండబోయిన ఆయోధ్య యాదవ్ అన్నారు.గురువారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో యాదవులు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారని , దానిలో భాగంగా మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకున్నామన్నారు. అందుకు ముఖ్యమంత్రి యాదవ సోదరులకు ఆర్థిక పరిపుష్టి కోసం గొర్రెల పంపిణి చేపట్టారని తెలిపారు. టిడిపి , కాంగ్రెస్ పాలకులు యాదవులను పట్టించుకోలేదని,కెసిఆర్ మాత్రం యాదవులకు కోకా పేటలో 5ఎకరాల స్థలం ఇచ్చి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటికి రెండు విడతలుగా 7674మంది లబ్దిదారులకు గొర్రెల పంపిణి పూర్తి చేశారని , రాజకీయంగా కూడా తెలంగాణలో 5ఎమ్మెల్యే, 1రాజ్యసభ, 2ఎమ్మెల్సీ లు ఇచ్చి యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించారన్నారు ఉప ఎన్నికలమాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా కూసుకుంట్ల విజయానికి యాదవులమంతా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముడిగ ఎరన్న యాదవ్, నల్ల లింగయ్య, ఉడత శంకర్‌యాదవ్, మేకల వెంకటేశ్‌యాదవ్, చొప్పరి వెంకన్న, పెందోట వెంకటయ్య, ఆవుల శంకర్,వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

## పొత్తు ధర్మాన్ని కాపాడాలి..

– రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలి

– సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, కుంభం శ్రీనివాసరెడ్డి



మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పెట్టుకున్న పొత్తు ధర్మాన్ని ప్రతి కార్యకర్త కాపాడాలని మునుగోడు సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సిపిఐ కార్యకర్తలకు సూచించారు.గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా 27పార్టీలతో దేశంలో ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. ఉప ఎన్నికల్లో బిజెపిని అంతమొందించడానికి బిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని కానీ ఇప్పుడురాష్ట్రంలో బిజెపి,బిఆర్ఎస్ రెండు పార్టీలు ఏకమయ్యాయని దేశంలో బిజెపిని,రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను ఓడగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నామని తెలిపారు.కాంగ్రెస్ కార్యకర్తలు, సిపిఐ కార్యకర్తలు అందరు కలిసికట్టుగా పనిచేసి రాజగోపాలరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతిఒక్కరుకష్టపడాలని పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే మంత్రి అయి ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,సహాయ కార్యదర్శి మందుల పాండు,గ్రామ కార్యదర్శి మునుగోటి దయాకర్,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి,సిపిఐ కార్యకర్తలు మిర్యాల యాదయ్య, కృపాటి లింగయ్య,రొమ్ముల యాదయ్య,అన్నం వెంకన్న,మందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల కులగణనపై రాహుల్ గాంధీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

– జాజుల



మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలో 60శాతానికిపైగా ఉన్న బిసిల కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు.గురువారం మునుగోడు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో బిసిల కులగణనపై ప్రకటన చేయడం హర్షణీయమన్నారు.బిసిలు ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలలో అభివృద్ధి సాధించాలంటే కులగణన మేలు జరుగుతుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు జనాభా ప్రకారం సీట్లు దక్కుతాయన్నారు. అంతేగాకుండా భవిష్యత్‌లో చట్ట సభలలో బిసిలకు సరైన ప్రాతినిధ్యం కలుగుతుందని జాజుల అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలు,నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్యయాదవ్, బడేసాబ్, గుంటోజు వెంకటాచారి, బొల్లేపల్లి లక్ష్మణ్‌గౌడ్, బూడిద మల్లికార్జున్, పానుగంటి విజయ్,ఈదులకంటి కైలాష్, జాజుల భాస్కర్, వీరమళ్ల కార్తీక్,వరికుప్పల మధు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం ముమ్మరంగా ప్రచారం

చండూరు,23నవంబర్,ప్రభాతవార్త: చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డులలో మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో వార్డు కౌన్సిలర్లు, , అధ్యక్షులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో ముందుకు దూసుకుపోతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని అంతా ముమ్మరంగా వార్డులలో టిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ వార్డులలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భూతరాజు దశరథ, 10వార్డుల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న, రెండోవార్డు కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్,మూడో వార్డు ఇన్చార్జ కోడి సుష్మ వెంకన్న,నాలుగోవారునడ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్,ఐదోవార్డు ఇన్చార్జ్ వెంకన్న, ఆరోవార్డు కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య, ఏడోవార్డు కౌన్సిలర్ చిలుకూరి రాధా శ్రీనివాస్, ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ తోకల వెంకన్న, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గుంటి వెంకటేశం, 10వ వార్డు కౌన్సిలర్ తోకల చంద్రకళ వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.







## నాలుగు రోజులు సిసిఐ పత్తి కొనుగోళ్ళు నిలిపివేత

-రెండు రోజులు వర్షాలు, మరొక రెండు రోజులు సెలవులు

నేలకొండపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్తః ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ముదిగొండ మండలంలోని సువర్ణాపురం గ్రామం వద్ద గల ఉషశ్రీ జిన్నింగ్ మిల్లు నందు ఈ నెల 24, 25 తేదీలలో సిసిఐ వారు పత్తి కొనుగోళ్ళు చేయరని నేలకొండపల్లి ఏఎంసి ప్రత్యేకశ్రేణి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, 26వ తేదీ ఆదివారం సెలవుదినం కావడం, 27వ తేదీ గురునానక్ జయంతి వలన సెలవుదినం కావడంతో సిసిఐ వారు పత్తి కొనుగోళ్ళు చేయరని ఆయన చెప్పారు. తిరిగి ఈనెల 28వ తేదీన యధావిధిగా సిసిఐ వారు పత్తి కొనుగోళ్ళు చేస్తారని, ఈ విషయాన్ని రైతు సోదరులు గమనించి సహకరించాలని ఆయన తెలిపారు.

## కామేపల్లి పంచాయతీలో చెత్త సేకరణ



కామేపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త : కామేపల్లి లో గురువారం చెత్త సేకరణ నిర్వహించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసర ప్రాంతాల్లో క్లీనింగ్ పనులను పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్ సారధ్యంలో సిబ్బంది చేపట్టారు. అదేవిధంగా గోపాలపురం లో విద్యుత్ స్తంభం కి అల్లుకున్న చెట్టు తీగలను, కొమ్మలను తొలగించడం జరిగింది.

## కమ్మగూడ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొయ్య ఆరోగ్యయ్య కాంగ్రెస్‌లో చేరిక

మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త మండలంలోని కమ్మగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొయ్య ఆరోగ్యయ్య గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడు నియోజకవర్గం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ శాలువాను కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆరోగ్యయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో గత కొంత కాలంగా తాను అవమానాలకు గురవుతూ తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల స్థాయి నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నందున తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్నేని నిర్మల లూర్ధయ్య, గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రచారం

మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నేడు మర్రిగూడ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. గతంలో సగానికి పైగా మండలంలోని గ్రామాల్లో పర్యటించగా మిగిలిన గ్రామాలలో ఆయన పర్యటించనున్నారు. మద్యాహ్నాం 3 గంటల సమయంలో తిరుగండ్లపల్లి గ్రామంలో పర్యటించేందుకు విచ్చేస్తున్నట్లు గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కొల్కులపల్లి శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# ఎన్నికల వేళ శాంతి భద్రతలే కీలకం

## - పోలింగ్ ప్రత్యేక పరిశీలకులు దీపక్‌మిశ్రా



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 23 - ప్రభాతవార్త:**

ఎన్నికల వేళ శాంతిభద్రతలు అత్యంత కీలకమని పోలింగ్ ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాల యంలోని మినీ సమావేశ మందిరంలో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిశ్రా మాట్లాడుతు ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలే అత్యంత కీలకమని సమస్యాత్మక కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సమీపంలో వ్యక్తులు గుమికూడకుండా 144 సెక్షన్‌ను అమలు చేయాలన్నారు. ఓటును వినియోగి ంచుకున్నవారు అక్కడే వేచి ఉండకుడా తిరిగి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ల సమీపంలో ప్రజలు గుంపులుగా ఉండకుండా చూసుకోవాలన్నారు. అనుమతి కలిగిన గుర్తింపు కార్డుదారులను మాత్రమే అనుమతించాలన్నారు. ఈవీఎంలను పోలీస్ బందోబస్తుతో తరలిం చాలన్నారు. పోలింగ్ స్టేషన్‌కు వచ్చిన మెట రీయల్స్ భద్రత విషయుంలో చర్యలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులు, 80యేళ్ల పైబడిన వయోవృద్ధుల హోం ఓటింగ్ గురించిన వివరాలను తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, కేంద్రాల ఆవం ణలో శాంతిభద్రతల పర్యవేక్షణకు సీసీటీవీలను ఏర్పా టు చేయాలన్నారు. పోలింగ్ నిర్వహణలో వచ్చే వదంతులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టా లన్నారు. అసత్య కథనాలు, వార్తలపై తక్షణమే స్పందించాలన్నారు. అప్ర మత్తత, సమస్యల పట్ల అవగాహనతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటర్లు మన అతిథులుగా భావించి స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఎన్నికల నిర్వహణపై డిజిటల్ ప్రజెంటేషన్‌లో వివరిస్తూ.. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో 9,66,439 మంది ఓటర్లకు 1098 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వీటిల్లో పట్టణ ప్రాంతాల్లో 181, గ్రామీణ ప్రాంతాల్లో 917 కేంద్రాలున్నాయన్నారు. మొత్తం కేంద్రాలు 701 లోకేషన్లలో ఉన్నాయని, వీటిల్లో 320 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 659 పోలింగ్ కేంద్రాల లోపల, 269 కేంద్రాల వెలుపల పరిశీలనకు సిద్ధం చేశామన్నారు. ఎపిక్ (ఓటరు) కార్డుల పంపిణి పూర్తి చేశామని, పంపిణి చేయని కార్డులను బీఎల్‌వోల ద్వారా పంపిణి చేశామన్నారు. 11 కార్డు దారులు చిరునామాల్లో నివాసం ఉండకపోవడం అందించలేకపోయామన్నారు. మొత్తం పోలింగ్ కేంద్రాల్లో నిర్వహణకు ప్రక్రీయకు 125శాతం 2435 బ్యాలెట్ యూనిట్లు, 125శాతం 1790 కంట్రోల్ యూనిట్లు, 140శాతం 1777 వీవీప్యాట్స్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు. పీవోలు 1313, ఏపీవోలు 1313, ఓపీవోలు, 2626, సూక్ష్మ పరిశీలకులు 306 మందిని నియమించి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించామన్నారు.

అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌళిక సదుపాయా లను కల్పిస్తున్నామన్నారు. పోలింగ్ స్టేషన్‌లో ఓటు వినియోగానికి వచ్చే దివ్యాంగులు, వయో వృద్ధులకు వీల్‌చైర్లను రిటర్నింగ్ అధికారులకు పంపించామన్నారు. జిల్లాలో 5421, ఇతర జిల్లాలో ఓటుహక్కు వినియోగానికి 2586 పోస్టల్ బ్యాలెట్లను జారీ చేశామన్నారు. సీవిజిల్ యాప్‌కు వచ్చిన 191 ఫిర్యాదుల్లో 98 పరిష్కరించామని, 93 ఫిర్యాదులను ఉపసంహరించుకున్నారన్నారు. సువిధ యాప్‌లో 1380 అనుమతులకు దరఖాస్తులు వచ్చాయని వాటిలో 932కు అనుమతులిచ్చామని, 330 తిరస్కరించామని, 30పురోగతిలో ఉన్నాయని, 16వాటికి అను మతులు రద్దు చేశామని, మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గతంలో పోలింగ్‌శాతం తక్కు వగా నమోదైన ప్రాంతాల్లో అవగాహన పెంచ డానికి కళాజాత, స్వీప్ కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈసీఐ నిబంధనల పర్య వేక్షణకు 16ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 స్టాటిక్ సర్వేలైన్స్, 21 వీఎస్‌టీ, 5వీవీటీ, 5అకౌ ంటింగ్, 5 సహాయ వ్యవపరిశీలన బృందాలను ఏర్పాటు చేశామన్నా రు. పోలింగ్ నిర్వహణకు 138కార్లు 13 మిని బస్సులు, 210 బస్సులు, 10 క్లోజ్డ్ కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. 3వతేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రీయకు నియోజవకవర్గాల వారిగా కేంద్రాల ఏర్పాటు, సి బ్బంది, సీటింగ్ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వివరించారు.

ఎస్పీ వినిత్ మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలతో నిరంతర పహారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘా తం కలుగకుండా రక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ బందోబస్తుతో పోలింగ్ మెటీ రియల్స్ తరలింపు ఉంటుం దన్నారు. ఈ కార్య క్రమంలో సాధారణ పరిశీల కులు కమల్‌కిషోర్, హరికిషోర్, గణేశ్, పోలీసు పరిశీలకులు స్వపన్ సర్కార్, జయంత్‌సింగ్, రిటర్నిర్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్ తదితరులు పాల్గోన్నారు.

# ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

## పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సత్తుపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :**

ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ గురువారం పరిశీలించారు. సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి, గంగారం, అయ్యగ ారిపేట, ఎన్టీఆర్‌నగర్, స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పెనుబల్లి మండలం, వంగా ముత్యాల బంజర్, జిల్లా పరిపరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించిపాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో కనీసం మౌలిక సదుపాయాల కల్పనలో యుద్ధ ప్రాతిపధికన పూర్తి చేయాలని, ఆయన అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాలలో పేయింటింగ్ వేయించాలని, టాయిలెట్స్‌లో వాటర్ ఉండాలని, టాయిలెట్లకు సంబంధించిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, పేయింటింగ్ కొరకు ఇంటీరియర్‌కు రాయల్ వేమర్షన్, ఎక్స్‌టిరియర్‌కు అఫెక్స్ ఆల్టిమా పేయింట్ వాడాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి, ఖమ్మం పంచాయతీ రాజ్ సూపరింటెండ్ ఇంజనీర్ (ఎస్సీ) చంద్రమౌలీలకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాలలో కావా ల్సిన వెలుతురు వచ్చేలా లైట్లు ఏర్పాటు చేయా లని, ప్రహరి గోడపై ఓటర్లకు అవగాహన కల్పిం చే పేయింటింగ్‌లు చిత్రీకరించాలని, కొత్తగా నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాక్‌లు నిలువు పనులు పూర్తి చేసి వాడుకలోకి తేవాలని ఆయన అధికా రులకు సూచించారు. ఒకే లోకేషన్‌లో ఎక్కువ కేంద్రాలు ఉన్న చోట క్రౌడ్ మేనేజ్మె ంట్‌కు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పోలి ంగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఓటరుకు సమా చార స్లిప్‌లు అందజే యాలని, ఓటర్ స్లిప్ తీసుకున్నట్లు రసీదు తీసుకోవాలని సి. విజిల్ యాప్‌ఐ అవగాహన కల్పించి డౌన్‌లోడ్ చేయించాలని కెలెక్టర్ విపి. గౌతమ్ పై అధికారులకు సూచించారు.

### జ్యోతి నిలయంలో ఈవిఎంలు పరిశీలించిన కలెక్టర్ :

సత్తుపల్లి జ్యోతి నిలయం హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయి ఎన్నికలకు సంబంధించిన ఇవిఎం, వీవిప్యాట్ల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ తనిఖీ చేశారు. బ్యాలెట్, యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కలెక్షన్‌లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచి ంచారు. కమిషనింగ్ ప్రక్రియలో చేయాల్సిన, చేయకూడని పనుల విషయమై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.

కమిషనింగ్‌కు హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులను, కమిషనింగ్ ప్రక్రియను గమనిం చాలని ఆయన అన్నారు. ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి కమిషనింగ్ హాల్ వరకు సీసీ కెమెరాలు ఏ ర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ సామాగ్రి అంతా పరిశీ లించి సామాగ్రి అంతా చేరుకున్నది, లేదని అడ్రస్ టాగ్ నెంబరింగ్ చెక్ చేసుకోవాలని, పేపర్ షీల్లు చూసుకోవాలని, రిజర్వ్ పోలింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, రిషప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని, బస్సుల పార్కింగ్, కదలికలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ విపి. గౌతమ్ సూచించారు.

ఎన్నికలు సమర్ధవం తంగా నిర్వహించేందుకు అధికారులు అప్రమ త్తంగా ఉండి పోలింగ్‌ను విజయంతం చేయా లని ఆయన కోరారు. కలెక్టర్ వెంట ఎ న్నికల అబ్జర్వర్ సత్యేంద్ర సింగ్,ఖమ్మం జీపి. ఎస్సీ చంద్రమౌళి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి, ఆర్‌అండ్‌బి ఇఇ హేమలత, కల్లూరు ఏసిపి బొజ్జా రామానుజం, తహసీల్దార్ యోగేశ్వరరావు, మున్సిపల్ కమిషన్ సుజాత, ఏవో శ్రీనివాసరావు పీఆర్ మరియు ఆర్ అండ్‌బి డిఈలు నలీని మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాక్టరీ టెండర్‌పై హైకోర్టు స్టేటస్‌కో

## రెండు రోజుల నిలుపుదలకు న్యాయస్థానం మొగ్గు

## ఎల్-I గుత్తేదారుకు తాత్కాలిక ఊరట

## ఆయిల్‌ఫెడ్‌కి కొత్త చిక్కులు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అంతా అనుకున్నట్లే అయింది. సిద్దిపేట పామా యిల్ ఫ్యాక్టరీ నిర్మాణ వ్యవహారం కోర్టుకు చేరిం ది. రెండు ప్రఖ్యాత నిర్మా ణ కంపెనీల మధ్య టెండర్ విషయంలో సాగుతున్న భీకర పోరు బుధవారం కీలక మలుపు తిరిగింది. దీనికి సంబంధించిన సమ గ్ర సమాచారాన్ని ప్రభాత వార్త ఇప్పటికే వెల్లడిం చింది. ఎల్-1 గా టెండర్‌లో నిలిచిన జాఫ్రో వారికి కాకుండా.,పనులను ఎల్-2 లో ఉన్న మరో ప్రియునికి కట్టబెట్టే ప్రయత్నాలు సాగుతు న్నాయంటూ బాధిత కంపెనీ వారు అనుమానించడం ఈ క్రమంలో వివాదం రాజుకోవడం.,రైతుల సొమ్ము ఆదాచేయాలని సంఘాలు ముందుకు రావడం ఇదంతా జరిగింది. దీంతో వారు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తారని వార్త ముందే చెప్పింది. ఇదే నిజమైంది. తెలంగాణా హైకోర్టులో రిట్‌పిటిషన్ నెంబర్: 32295/2023 మీద వ్యాజ్యం దాఖలుకాగా.,గౌరవ జస్టిస్ నాగేష్‌భీంపాక టెండర్ ప్రక్రియపై తాత్కాలాక స్టేటస్‌కో విధించారు. 24.11.2023 వరకూ ఈ ఉత్తర్వు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. తదుపరి విచారణ సాగుతుంది. ఎంత కాలం సాగుతూ ఉంటుందో అదంతా న్యాయ పరిధిలోని అంశం. కాకపోతే ఈలోపు అర్జంట్‌గా ఇద్దరిలో ఎవరికో ఒకరికి టెండర్ ఇచ్చేయడం.,పనులు మొదలైపోవడం మాత్రం ప్రస్తుతానికి పెండింగ్‌లో పడ్డట్లే.

# పవన్‌కల్యాణ్ కారును చెక్‌చేసిన అధికారులు

**కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం పర్య టనలో భాగంగా ప్రగతి మైదాన్ నుంచి కొత్త గూడెం స్టేడియంకు వెళ్తుండగా పవన్‌కల్యా ణ్ వాహనాన్ని ఎఫ్ ఎస్‌టీ టీం అధికారి రా కేష్ ఆధ్వర్యంలో ఆపి తనిఖీ చేశారు. వాహనంలో ఏమైనా డబ్బులు, ఇత ర సామాగ్రి ఏమైనా తరలిస్తున్నారా లేదా అని చెక్ చేసి రిపోర్టు రాశారు.

# నేడు కొత్తగూడెం రానున్న ప్రియాంకగాంధీ

**కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త:**



కాంగ్రెస్ బలపర్చిన సీపీఐ అభ్యర్ధి కూనంనేని సాంబశివరావు గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నేత ప్రియాంక గాంధీ శుక్రవారం కొత్తగూడెంలో పర్యటించనున్నారు. శుక్రవారం మద్యాహ్నాం 1.30 గంటలకు కొత్తగూడెం పాత డిపో నుంచి త్రీటౌన్ సెంటర్ వరకు పర్యటించి ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారు.